1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం జనవరి 04, 2025 www.navatelangana.com



ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలోని ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శివనేనిగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 34 యందు 18.12 ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని శుక్రవారం ఆ పార్టీ గ్రామ శాఖ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ భూమిలో నాలుగు ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చారని, మిగతా భూమి రాళ్లు, బోళ్లు ఉన్నా, వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. వాస్తవ కబ్జా దారులను గుర్తించి పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, చొప్పరి లింగయ్య, రుద్రవరం మహేష్, పోతులూరి,నాగిళ్ళ స్వామి, నర్సింహా,చొప్పరి మల్లయ్య, గుండాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

భద్రత పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



భద్రతలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కోరారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత ఉత్సవాలు పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా మాసం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ మాసంలో ట్రాఫిక్ నిబంధనలు, భద్రతలు విషయాలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలతో వాహనాల నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ వీరస్వామి తహశీల్దార్ హరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను
అర్హులకు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని ఐటిపాముల గ్రామ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేదలకు అందించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను మొదలు పెట్టారని కాని ఇప్పటివరకు పనులు పూర్తి చేయలేదన్నారు. దీంతో ఆ నిర్మాణాలలో చెట్లు మొలవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. ప్రభుత్వాలు మారినా పనులు జరగకపోవడం శోచనీయమన్నారు. నాణ్యత పాటించకపోవడంతో ఫిల్లర్లు వంగిపోవడం స్లాబులు కృంగిపోవడం జరిగిందన్నారు. సరైన ప్రణాళిక లేకుండా నిర్మించడంతో చుట్టూ నీరు చేరి లోతట్టు ప్రాంతంగా మారిందని పేర్కొన్నారు. వందమంది లబ్దిదారులకు ఇండ్లు నిర్మించే లక్ష్యంతో పనులు ప్రారంభించారని కానీ 32 ప్లాట్ల నిర్మాణం చేపట్టారని అవి కూడా అసంపూర్తిగా నిర్మించడంతో నిరుపయోగం అయ్యాయని తెలిపారు. రూ.95 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు వృథాగా మారాయన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులను మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి, మౌలిక వసతులు కల్పించి అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు గంజి మురళి, ఇటికాల సురేందర్, చిలుముల రామస్వామి, గడగోజు రవీంద్రచారి, ఊట్కూరు శ్రీను, జాల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తారా..?

నార్కట్‌పల్లి : కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలను గుర్తించి ప్రభుత్వ నిబంధన మేరకు కేటాయిస్తారా? సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్వాధీనపరచుకొని పేదలకు పంచాలా? ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల, ఔరవాణి గ్రామాల్లో నిర్మాణం చేపట్టి వృథాగా ఉన్న ఇండ్లను ఆ పార్టీ బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంలలో రూ.4కోట్ల , ఔరవాణిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీచేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారాయన్నారు. ఈ నెల 30 లోపు లబ్దిదారులను గుర్తించి ప్రభుత్వం నిబంధనల మేరకు కేటాయించాలని సూచించారు. జిల్లాలో



ఇందిరమ్మ ఇండ్ల కోసం 4లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రతి నియోజకవర్గానికీ 3500 ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఆరు నియోజకవర్గాల్లో 22 వేల గృహాలు చొప్పున పంపిణీ చేస్తే ఎన్ని సంవత్సరాలు అయితే నాలుగు లక్షల ఇండ్లు పూర్తి అవుతాయని ఆయన ప్రశ్నించారు. కోటి ఆశలతో నీళ్లు, నిధులు, నియమకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో గత ప్రభుత్వ పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో డబుల్ బెడ్ రూములు ఎక్కడ ఎన్ని నిర్మించారు? ఎంత డబ్బులు కేటాయించారో, లెక్కలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులుపుచ్చకాయల నర్సిరెడ్డి,మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, , మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు దండు రవి, సోమనబోయిన సైదులు,కల్లూరి కంట్ల మహేశ్వరం, ముప్పిడి సత్యం,నాగచారి,దమెర నరసింహ, మైల రామలింగం, ముప్పిడి లింగయ్య, వెంకటయ్య, ఆయా గ్రామాల బాధితులు పాల్గొన్నారు.

గోల్డెన్ శ్రీ చైతన్యలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పట్టణంలో దేవరకొండ రోడ్డులో గల గోల్డెన్ శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా భేటీ సమాన్ రెస్పెక్ట్ గర్ల్స్ అనే అంశంపై కౌన్సిలర్ నాగమణి , సఖి అధికారి మాట్లాడారు. నాటి తరం అమ్మాయిల కంటే నేటి తరం అమ్మాయిలు బాగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఆత్మస్థైర్యమే కాదు ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మెన్ శ్రీధర్, సుధాకర్, సుజిత ప్రిన్సిపాల్ శోభన్, డీన్ లివింగ్, స్వాతి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ద్వారా శాంతి సమాజాన్ని సృష్టిదాం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సైన్స్ ద్వారా శాంతి సమాజాన్ని సృష్టిద్దామని నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ. అందరూ సైన్స్ అభివృద్ధి కోసం కృషి చేయాలని, సైన్స్ టెంపర్ పెరగాల్సిన అవసరం ఉందని, సైన్స్ లో వస్తున్న చాలెంజీలను ఎదుర్కొనే విధంగా తయారు కావాలని తెలిపారు. సైన్స్ తోనే అన్ని అభివృద్ధి చెందుతున్నాయని, ముఖ్యంగా ఎంతో వెనుకబడిన నల్గొండ ప్రాంతం సైన్స్ వల్లనే అభివృద్ధి అయిందని, ఇప్పుడు నల్గొండలో ఏటుచూసిన అభివృద్ధి స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మదిలో సైన్స్ బోధన చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా బోధించాలని తెలిపారు. సివి రామన్ చెప్పిన కొటేషన్ ను ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేస్తూ "నా మతం సైన్స్. నేను సైన్స్ ని



నమ్ముతానని" సి వి రామన్ తెలియజేశారన్నారు. జనవరి 3 ను ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతితో పాటు ,మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించినందున ఉపాధ్యాయులందరూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సైన్స్ అన్నది ప్రతిచోట, ప్రతిరోజు ఉంటుందని తెలిపారు.ప్రపంచంలో అన్నింటికీ మూలాధారం సైన్స్ అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జీవనశైలిని సైతం మార్చే శక్తి సైన్స్ కు ఉందని, రిలేటివిటీ థియరీ కి సైన్స్ పునాది వేసిందని అన్నారు. ప్రపంచంలో ప్రతి అంశానికి సైన్సు, గణితాలు పునాది వంటివి అని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు సైన్సు, గణితానికి సంబంధించి కనీసం ఒక్క పేజీ అయిన చదవడం అలవాటు చేసుకోవాలని, దీనివల్ల జీవనశైలిని మార్చుకోవచ్చని అన్నారు .



మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను బయటికి తీసేందుకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని ,వినడం కన్నా ప్రాక్టికల్ గా చూడడం ద్వారా ఎక్కువగా నేర్చుకోవచ్చున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి స్వాగతోపన్యాసం చేశారు. విద్యార్థులు సైన్స్ ,గణితం, పర్యావరణం పై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్సీలు రోడ్డు భద్రతపై రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమం ప్రారంభంలో బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపాల్ బాలశౌరి ,ఉప రవాణా కమిషనర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నిడమనూరు

ఎన్నికల ముందు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ ఆఫీస్‌లో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులకు అందరికీ రూ.2 లక్షల రుణమాఫీ జరగలేదని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సభలో ఎంపిక చేయాలని, నియోజకవర్గానికి 10వేల ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల జోక్యం లేకుండా చూడాలని, రైతు భరోసను కండిషన్లు పెట్టకుండా అర్హులైన రైతులందరికీ వెంటనే వేయాలని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, పెన్షన్లు 4000 పెంచి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, మల్లికంటి చంద్రశేఖర్, ఇంజమూరి శివ, తోటపల్లి బాల నారాయణ, రాంరాజు యశోద, మెరుగు రాములు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-దేవరకొండ

ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 149 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ .52 లక్షల 53 వేల చెక్కులను పంపిణీ చేశారు. .సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అనంతరం నేరేడుగొమ్ము మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు జాని యాదవ్,దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,బిక్కు నాయక్,భవాని పవన్ కుమార్, మాజి జడ్పీటీసీలు బుచ్చి లచ్చీరామ్ నాయక్,బాలు నాయక్, వేమన్ రెడ్డి,అంగిరేకల



నాగభూషణం,కృష్ణయ్య, యుగంధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు యునుస్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సతీష్,కొండల్ యాదవ్,భూతం సైదులు,మాస భాస్కర్, మాజీ సర్పంచులు,మాజి ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

- విజ్ఞాన కేంద్రం కన్వీనర్ నర్సిరెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అనాదికాలంగా వస్తున్న దురాచారాలను ఎండగడుతూ భావిభారత మహిళలకు అక్షర జ్ఞానం నేర్పిన సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగించాలని విజ్ఞాన కేంద్రం కన్వీనర్ నర్సిరెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారం మహిళలకు చదువు ఎందుకు అంటూ పురుష అహంకార ధోరణితో మరుగున పడిన స్త్రీ జాతి సమాజానికి దిక్సూచి గా నిలిచిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయిపూలేగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని అనే అనేకమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ నల్గొండ డివిజన్ నాయకులు నవదీప్, కిరణ్, రవి, శైలజ, శృతి పాల్గొన్నారు.

రూ.15 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధుడు చెన్న కృష్ణయ్యకు ఫెయిత్ బంజారా ఆశ్రమచైర్మెన్, సామాజిక వేత ధీరావత్ హన్యనాయక్ ఇంటి నిర్మాణానికి రూ. 10 వేల నగదు. రూ.5000 విలువగల పునాదిరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్యకు ఇద్దరు మనవరాలు, ఒక మనవడు ఉన్నారని వారి జీవన స్థితిగతులు దుర్భలంగా ఉన్నాయని తెలిసి తన వంతు బాధ్యతగా సహాయం అందజేసినట్టు తెలిపారు. కృష్ణయ్య మనవరాల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు.

సావిత్రి బాయి పూలే ఆశయాలను సాధిద్దాం



- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిపాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అణగారిన వర్గాల, స్త్రీల విద్య కోసం బ్రాహ్మణ ఆధిపత్యం పైన పోరాడి పాఠశాలలు స్థాపించిన ధీర వనిత సావిత్రి బాయి పూలే ఆశయాలు సాధించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలునిచ్చారు. శుక్రవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని దొడ్డికొమరయ్య భవనంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపలని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఐద్వా తరుపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మహిళ హక్కులే మానవహక్కులని నినదించి సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దూరచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాదా, జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి, జిల్లా కమిటీ సభ్యులు జంజిరాల ఉమా, ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ,నాయకురాలు పుప్పాల పుష్పశైలజ, లక్ష్మి, భాగ్యమ్మ మరియమ్మ రాణి కమల తదితరులు పాల్గొన్నారు.



వీరనారి ఐలమ్మ ట్రస్టు లీగల్‌సెల్ ఆధ్వర్యంలో...

వీరనారి ఐలమ్మ ట్రస్టు లీగల్‌సెల్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని దొడ్డికొమరయ్య భవనంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ట్రస్టు లీగల్ సెల్ కన్వీనర్ మేకల వరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమానత్వానికి విద్యనే ఆయుధమని భావించి మహిళా వెనుకబాటుకు విద్యలేకపోవడమే కారణమని గ్రహించి, విద్యావ్యాప్తికి అజన్మాంతం కృషి చేసిన గొప్ప మహనీయురాలు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల పుష్ప, ఉమ్మ, శైలజ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శాలను కొనసాగించాలి

అనాదికాలంగా వస్తున్న దురాచారాలను ఎండగడుతూ భావిభారత మహిళలకు అక్షర జ్ఞానం నేర్పిన సావిత్రిబాయి పూలే



ఆశయాలు కొనసాగించాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దండంపల్లి సరోజ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కతాల్ గూడ ప్రాథమిక పాఠశాల లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కతాలగూడ ప్రాథమిక పాఠశాల మహిళా టీచర్లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారం మహిళలకు చదువు ఎందుకు అంటూ పురుష అహంకార ధోరణితో మరుగున పడిన స్త్రీ జాతి సమాజానికి దిక్సూచి గా నిలిచిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు దండెంపల్లి సత్తయ్య, పనస చంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ పామనగుండ్ల కళావతి, మహిళా ఉపాధ్యాయులు చాంద్ బి, రాణి, భవాని శైలజ, సునీత, అంగన్వాడి టీచర్ రమాదేవి ఉపాధ్యాయులు రాజశేఖర్, మధుబాబు ,తదితరులు పాల్గొన్నారు

ఐద్వా ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ పలు వార్డులలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒకరోజు



సభ్యత్వం కార్యక్రమం పలు వార్డులలో నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జాలబావి ఐద్వా వార్డు కార్యదర్శి మర్రి దేవకీ, అధ్యక్షురాలు కలుకూరు సుకన్య, కమిటీ సభ్యులు చంద్రిక,సుధ,విజయమై చోటా స్కూల్ టీచర్స్ ప్రిన్సిపాల్ శిరీన్, సానియా, నందిని, సుప్రజ, వినోద, మేఘన పాల్గొన్నారు.

చిట్యాల : స్త్రీల విద్యాభివృద్ధికి హక్కుల కోసం కృషిచేసిన



,తొలి తరం ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అసమాన తల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన దంపతులు సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రుద్రారపు పార్వతమ్మ, మండల నాయకురాలు బొడ్డు లక్ష్మి, జ్యోతి ,లలిత ,స్వాతి ,ప్రమీల, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

నవతెలంగాణ-దామరచర్ల



మిర్చి పంట విత్తనాలలో లోపం ఉందని చేసిన ఆరోపణల పై మండలం లోని కల్లేపల్లి గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారితో పాటు శాస్త్రవేత్తల బృందం పర్యటించారు.ఈ సందర్భంగా మిర్చి పంటలో పంట ఉత్పత్తి తక్కువ గా రావడానికి గల కారణాలను శాస్త్రవేత్తలు పరిశిలించినారు. రైతులతో మాట్లాడి చేపట్టిన యాజమాన్య పద్ధతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. ఉమరాణి , హార్టికల్చర్ అధికారి నసీమ , వ్యవసాయ శాస్త్రవేత్తలు నిఖిల్ ,ప్రశాంత్ , కెవికె కంపాసాగర్ శాస్త్రవేత్తలు రాములమ్మ , వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక , మిర్చి రైతులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి సేవ లాంటిది

- కమిట్‌మెంట్‌తో పని చేయాలి
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

సమాజంలో వైద్య వృత్తి సేవ లాంటిదని,వైద్య సిబ్బంది కమిట్‌మెంట్ తో పనిచేసి ఆస్పత్రికి వచ్చిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైద్యులకు సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.70 లక్షలతో ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. రోజురోజుకు కిడ్నీ పేషెంట్లు ఎక్కువవుతున్న నేపథ్యంలో డయాలసిస్ కేంద్రం కిడ్నీ పేషెంట్లకు ఎంతో మేలు చేస్తుందని,ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల సమీప గ్రామాల కిడ్నీ పేషెంట్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు డయాలసిస్ కేంద్రం పనిచేయాలని అధికారులకు వైద్య సిబ్బందికి సూచించారు.. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సరిపడా తరగతి గదులు లేవని,డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని,డార్మెంటరి హాల్ సరిపోవటం లేదని,ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ లేక విద్యుత్ సమస్యలు ఏర్పడుతుందని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో త్వరలోనే సమస్య



పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 25 రోజులుగా కేజీబీవీ అధ్యాపకులు సమ్మె చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎంహెచ్ఓ పుట్ల మధు,డి సిహెచ్ డాక్టర్ మాతృ,డాక్టర్ చక్రవర్తి,తహసీల్దార్ బక్క శ్రీనివాసులు,ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శంకర్ నాయక్,ఆసుపత్రి సిబ్బంది,మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి,మేతరి యాదయ్య,అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్,వెంకటంపేట బాలయ్య,జమ్ముల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

'కార్పొరేట్ స్థాయి విద్య అభినందనీయం'



నవతెలంగాణ-కోదాడరూరల్

కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనీయమని ప్రభుత్వ న్యాయవాది సుధాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రేస్ కళాశాలను రేస్ జూనియర్ కళాశాల బ్రోచర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను తక్కువ ఫీజుకు అందించడం నిజంగా అభినందించాల్సిన విషయం అన్నారు. గతంతో పోలిస్తే చాలా వరకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా కార్పొరేట్ స్థాయి విద్యను పేదలకు అందిస్తున్న ఏకైక కళాశాల రేస్ కళాశాల అన్నారు. జాతీయస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్న రేస్ కళాశాల భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు ఎస్ఆర్ఎం పాఠశాలకు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం గతంలో వచ్చిన వరదలకు ఒరిగి పోవడంతో అక్కడ ఉంటున్న దుకాణదారులకు ప్రమాదం పొంచి ఉంది. నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని దుకాణదారులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ తీగలు సమీపంలో ఉన్న చెట్టుకు తగులుతూ ఆనుకుని ఉన్నాయని ఎప్పుడైనా స్థంభం పడి ప్రమాదం జరగవచ్చని తెలిపారు. అధికారులు స్పందించి విద్యుత్ లైన్‌ను స్తంభాన్ని సవరించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



గంజాయి పట్టివేత.. ఎనిమిది మంది అరెస్ట్

- రూ.20వేల విలువైన 2కిలోల గంజాయి స్వాధీనం
- నాలుగు బైకులు, ఒక సెల్ ఫోన్ సీజ్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడటౌన్

మునగాల మండలం పరిధిలోని నరసింహపురం గ్రామ శివారులో గంజాయి విక్రయిస్తూ, కొనుగోలు చేస్తున్న 8 మంది నిందితులను అరెస్టు చేసినట్టు కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గంజాయి నిందితులకు సంబంధించిన వివరాలను శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఏ-1 సీతారాం పంగి చిత్రకొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో గంజాయిని గుర్తు తెలియని వాళ్ళ దగ్గర నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి కావలసిన వారికి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. గత మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా నుండి ముగ్గురు వ్యక్తులు మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన ఏ -2 కోచర్ల కేరీ, గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన ఏ-3 కోచర్ల ప్రేమ్ కుమార్, నేరేడుచర్ల మండలం సోమారం గ్రామానికి చెందిన ఏ-4 భీమిశెట్టి మహేష్‌లు ద్విచక్ర వాహనాలపై సీతారామ పంగి వద్దకు వెళ్లి ఒక కేజీ గంజాయిని రెండు వేల రూపాయల చొప్పున కేజీన్నారా గంజాయిని కొనుక్కొని వచ్చారు. తెచ్చిన గంజాయిని కొంత వారు తాగడానికి ఉంచుకొని మిగిలినది చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ప్యాకెట్ రూ.500 చొప్పున అమ్ముకున్నారు. ఈ విధంగా ఇప్పటికీ రెండు మూడుసార్లు గంజాయిని తెచ్చుకుని తాగి అమ్ముకున్నారు. చివరగా గత ఏడాది డిసెంబర్ 28న ఏ-4 నిందితుడు బిమిశెట్టి మహేష్ గంజాయి గురించి పంగి సీతారాంకు ఫోన్ చేసి నువ్వు గంజాయిని మా వద్దకు తీసుకువస్తే మీకు కేజీకి రూ.10 వేలు ఇస్తామని మహేష్ చెప్పగా గురువారం 2 కేజీల గంజాయిని తీసుకొని లారీలో భద్రాచలం నుండి ఖమ్మం మీదుగా కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్దకు వచ్చి అనంతరం, ఏ-2 కొచ్చర్ల కేరి, ఏ-3 కోచర్ల ప్రేమ్ కుమార్ ఇరువురు కలిసి కోదాడ బైక్ మీద సీతారామను మునగాల మండలం నర్సిపురం గ్రామ శివారులో గల మిడ్ ల్యాండ్ హెూటల్ వెనుక గల వెంచర్ వద్దకు తీసుకువెళ్లారు. వారు తీసుకువచ్చిన గంజాయిని కొనుగోలు చేసేందుకు ఏ-4 భీమిశెట్టి మహేష్, చిలుకూరు మండలం పోలేనే గూడెం గ్రామవాసులు ఏ-6 పసుపులేటి శబరినాథ్, ఏ-5 తిరుమగళ్ల యశ్వంత్, కోదాడ మండలం దొరకుంట గ్రామవాసులు ఏ-7 వీరబోయిన మధు, ఏ-8 కొమ్మగాని సాయి సతీష్, ఏ-9 చాపల రాకేష్‌కు గంజాయిని అమ్మేక్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు మునగాల పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లుగా తెలిపారు. 9 మందిలో ఎ-2 నిందితుడు కొచ్చర్ల కేరి పరారీలో ఉన్నారని మిగిలిన 8 మందిని అదుపులకు తీసుకుని వారి వద్ద నుండి గంజాయిని, నాలుగు ద్విచక్ర వాహనాలు ఒక సెల్ ఫోన్, స్వాధీనం చేసుకున్నామని, ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ.20 వేల వరకు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. అరెస్టు చేసి వారిని కోర్టులో హాజరుపరిచామన్నారు. గంజాయి నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్‌ను, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

- ప్రాంతీయ ఉద్యాన అధికారి ప్రమిత

నవతెలంగాణ-అర్వపల్లి

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి.ప్రమిత అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం సామ లింగమ్మ వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుంగతుర్తి డివిజన్‌లో ఎక్కువ మొత్తంలో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలోని రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు మహేంద్ర ఈపిసి డ్రిప్ కంపెనీ జిల్లా ప్రతినిధి ఈ అఖిల్,రైతులు సామా లింగమ్మ, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.



సమస్యలతో వచ్చే ప్రజలను ఆదుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సమస్యలతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి ఇటీవల టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి చేరే విధంగా కృషి చేయాలని, కార్యాలయానికి సమయ పాలన పాటించాలని, ఎలాంటి అత్యాశ కి పోకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపరిటీడెంట్ పద్మారావు పాల్గొన్నారు.

ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలి

ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో 2025 గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించి మాట్లాడారు. నెల రోజులపాటు జాతీయ రహదారి భద్రత మాసహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి.రాంబాబు, జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి, ఎంబీఏ జయప్రకాశ్ రెడ్డి, ఈ ఆదిత్య డి బి ఐ అంజనేయులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ అవిష్కరణ



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్లో శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి పాండురంగ చారి, మునగాల అ ధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.విక్ర మ్ రెడ్డి.హుస్సేన్, కోశాధికారి ప్రవీ ణ్, మహిళా అధ్యక్షురాలు వాణి, ఉపాధ్యాయులు గోవర్ధన్, రమేష్, శ్రీధర్ రెడ్డి, వెంకటాచారి, వీరస్వామి, లక్ష్మి, పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో డీఈ వెంకటకృష్ణయ్యకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

టీజీయూఈఈయు సీఐటీయూ ఆధ్వర్యంలో కోదాడ హుజూర్నగర్ విద్యుత్ శాఖ డీఈ వెంకట కృష్ణయ్యకు కార్మిక సంఘాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించాయి. ఈ సందర్భంగా డీఈ వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు తమ పరిధిలో ఎటువంటి సమస్యలు రాకుండా యూనియన్ నాయకులు తమ యూనియన్ సభ్యులకు తెలియజేసి విద్యుత్ సంస్థకు మరింత మెరుగైన సేవలు అదించాలన్నారు తనకు సన్మానం చేసిన యూనియన్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నాగేశ్వరరావు, కార్యదర్శి కోటగిరి వెంకట్ నారాయణ, వేములూరి కిరణ్ పాల్గొన్నారు.



పారా స్పోర్ట్స్ సీఎం కప్‌లో గరిడేపల్లి క్రీడాకారుల ప్రతిభ

నవతెలంగాణ-గరిడేపల్లి



పారా స్పోర్ట్స్ సీఎంకప్‌లో గరిడేపల్లి క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. 2024 డిసెంబర్ 31 నుండి 2025 జనవరి 02 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పారా స్పోర్ట్స్ సీఎంకప్‌లో గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన అమరారపు సైదులు, అప్పనపేట గ్రామానికి చెందిన గుర్రం నరేష్ రెడ్డి పారా వాలీబాల్‌లో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించగా.. వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని, దివ్యాంగులము సాధారణ వ్యక్తుల కంటే ఎంతోఅసాధారణ ప్రతిభావంతులమన్నారు. తాము దృష్టి పెడితే సాధించలేనిది ఏదీ లేదని వారు సాధించిన ఈ మెడల్స్ నిదర్శనంగా నిలిచాయన్నారు. దీనికి ఎంతగానో సహకరించిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్ష, కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి

నవతెలంగాణ-తుంగతుర్తి

యూటీఎఫ్ ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని యూటీఎఫ్ మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో2025 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి, మహిళల అభివృద్ధికి కృషి చేసిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ మేరకు విద్యారంగబలోపేతం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరలా ఎమ్మెల్సీగా గెలిపించుకుని విద్యారంగాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మండడి సూర్యప్రకాష్, మండల వైస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్ పాలవెల్లి ప్రేమయ్య, సీనియర్ నాయకులు పాలకుర్తి ఎల్లయ్య,గుండ్ల ఆంజనేయులు, విక్రం, బండారు భవాని, అక్కనపల్లి శైలజ, కర్నలక్ష్మి, కొమ్ము గణేష్, కృష్ణ, మైనారిటీ జనార్ధన్ సుందరయ్య విజయ్, సుధాకర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకుల.. రిలే నిరాహార దీక్షలు భగ్నం



- పోలీసులకు, ఉద్యమకారుల మధ్య తోపులాట, ఉద్రిక్తం
- ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకుల అక్రమ అరెస్టు, విడుదల
- అనుమతులన్నింటినీ రద్దు చేసేంతవరకుఐక్యంగా ఉద్యమిస్తాం
- ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నేతలపిలుపు



నవతెలంగాణ-మోతె

ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు అయ్యేంతవరకు ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామంలో కంపెనీ పెట్టే ప్రాంతం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలను పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, ఉద్యమకారుల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అనంతరం పోలీసులు ఉద్యమకారులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ మోతే మండలం రావిపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దుచేయాలని శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రైతులు ను అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. శాంతియుతంగా తమ నిరసన తెలియజేయడానికి టెంటు వేసుకుంటుంటే పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సబబు అని ,శాంతియుతంగా చేస్తున్న నిరాహార దీక్షను అడ్డుకోవడం అంటే ప్రజల హక్కులను పోలీసులు కాల రాయడమేనని అన్నారు. కంపెనీపనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలంశెట్టి గూడెం, కోట పహాడ్, మోతే మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్ తండా, మేకల పాటి తండా, సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.ఈ ఇథనాల్ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొని ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బంగారం పండే పంట భూములు బీడు భూములుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు.ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై తక్షణమే అధికార ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఏడుగుర్ని అరెస్టు చేసి సొంత పూచికత్తపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీజిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, పేర్ల నాగయ్య, కొనుకుంట్ల సైదులు, నల్లెడ మాధవరెడ్డి, నారబోయిన వెంకట్ యాదవ్, ఆవుల నాగరాజు యాదవ్, కునుకుంట్ల సైదులు, కాకి సురేందర్ రెడ్డి, కాంపాటి దిలీప్, కాకి నారాయణ రెడ్డి, పానగంటి మల్లారెడ్డి, పందిళ్ళపల్లి మల్లారావు, కాకి పాపిరెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పో డపంగి ముత్తయ్య, బాల గాని మదర్ గౌడ్, సోమ గాని మల్లయ్య, వెలుగు మధు చేగువేరా, పుల్లారి సింహాద్రి, పిడమర్తి భరత్ వెన్నెల, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి



- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-నాగారం

ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల వరకు వ్యాక్సినేషన్ నిర్వహించాలని, సిబ్బంది కేటాయించిన అచీవ్మెంట్ టార్గెట్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని రిజిస్టర్ రికార్డ్సలలో ఎప్పటికప్పుడు అప్డేట్‌ను నమోదు చేయాలని పేర్కొన్నారు. సూపర్వైజర్ క్యాడర్ ప్రతి నెలలో 15 రోజుల నుండి 20 రోజులు ఫీల్ లోకి వెళ్లాలని అత్యవసర సమయంలో మాత్రమే ఫోన్ ద్వారా సెలవులు మంజూరు చేయబడతాయని మీకేమైనా సందేహాలు ఉంటే జిల్లా వైద్యాధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెనని లేనిపక్షంలో చర్యలు తీసుకొనబడుతాయని హెచ్చరించారు ఈ సమావేశంలో డాక్టర్లు హర్షవర్ధన్ శ్రవణ్ కుమార్ నజియా సుజాత సిహెచ్ఓ మాలోత్ బిచ్చు నాయక్ హెచ్ఇ విమలమ్మ పిహెచ్ఎన్ గొట్టే అరుణ కుమారి, సూపర్వైజర్ వినోద రామచంద్ర, సిబ్బంది ప్రవీణ్ రెడ్డి, సరస్వతి, యాదగిరి పాల్గొన్నారు.

పటిష్టంగా శాంతి భద్రతల పరిరక్షణ



- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణలో జిల్లా పోలీసులు బాగా పనిచేస్తున్నారని యస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పురోగతి చెందుతూ ప్రజలకు ఉత్తమైన సేవలు అందించాలని కోరారు. నేరాల నివారణలో బాగా కృషి చేయాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మట్టయ్య, నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సీఐలు వీరరాఘవులు, రాజశేఖర్, శ్రీను, రఘువీర్ రెడ్డి, రాము, రజిత రెడ్డి, రామకృష్ణారెడ్డి, చరమందరాజు, లక్ష్మీనారాయణ, నాగభూషణం, హరిబాబు, శివకుమార్, ఆర్ఐ నారాయణరాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సెక్షన్ సూపరింటెండెన్స్ శ్రీకాంత్, విజయ్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు



సూర్యాపేట కలెక్టరేట్

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- జిల్లాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలు అయిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న అణగారిన సమాజం కోసం, స్త్రీల హక్కుల కోసం విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం పోరాటం చేశారన్నారు. వారి పోరాట ఫలిత మూలంగానే నేడు స్త్రీలు స్వేచ్ఛ సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ చదువుకోగలుగుతున్నారని తెలిపారు. దేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావులు చేత, విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నారని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదని వారితోనే సమాజం మార్పు సాధ్యం అవుతుందని సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్,సంక్షేమ శాఖ అధికారులు లత, అనసూర్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు పద్మారావు,శ్రీలత, సాయి గౌడ్, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట:

దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపిలు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంవియన్ భవన్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శూద్రులు, అస్పృశ్యులు చదివితే నాలుకలు కోయాలనీ, పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి పేదలకు, మహిళలకు చదువు నేర్పిన ధీరవనిత అని పేర్కొన్నారు. శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలనీ.. అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి ఆమె అని పేర్కొన్నారు.బ్రహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లో ఉన్న ఆధిపత్య భావజాలానికి ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారనీ తెలిపారు. సత్యశోధక్ సమ భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయని అన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు.



సూర్యాపేట..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జే నరసింహారావు, నాయకులు చినపంగి నరసయ్య, శ్రీనివాస్, మార్క్,లింగన్నవెంకన్న, రాములు, రాంబాబు పాల్గొన్నారు.

గరిడేపల్లి :మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే మహిళ కోసం పోరాటం చేసిందన్నారు. దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేశారన్నారు. మహిళల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన ఉద్యమకారిగా ఆమె అభివర్ణించారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మహిళలు ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సరిత, జుట్టుకొండ సుశీల, బొల్లేపల్లి రాములమ్మ, ఆవుల సరోజన, జుట్టుకొండ పిచ్చమ్మ, ధనలక్ష్మి, అనసూయమ్మ, పిచ్చమ్మ లింగమ్మ, ధనమ్మ జ్యోతి, నాగమ్మ, లక్ష్మమ్మ, ధనమ్మ, నాగమణి, శ్రీలత, సీతమ్మ పద్మ, యశోద పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

మున్సిపల్ వైస్‌చైర్మెన్, విద్యుత్ ఏఈలకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 19వ వార్డు హ్యాండ్లూమ్ మార్కెట్ నుండి గాంధీపార్కు రోడ్డు వరకు విద్యుత్ వైర్లు ఇండ్ల మీద నుండి సుమారు 50 ఏండ్లు ఉన్నాయని, ఈ వైర్ల వల్ల ప్రమాదం ఉన్నందున మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం కలెక్టర్‌కు విషయం తెలియజేయగా స్పందించారు. విద్యుత్ ఏఈ రాజుల సతీశ్‌ను సమస్యను పరిష్కరించాలని తెలపగా ఏఈ సతీశ్ ఎస్టిమేషన్ వేసి సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరించిన వైస్‌చైర్మెన్ శ్రీశైలం, ఏఈ సతీశ్‌ను శుక్రవారం ఇండ్ల యజమానులు, హ్యాండ్లూమ్ మార్కెట్ ప్రజలు, వ్యాపారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పల్చం సత్యం, సంతోశ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, నాగరాజు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఆపదలో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆదుకుంటామని మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నర్సింగరావు అన్నారు.శుక్రవారంయాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, పెద్ద మాసా యిపేటలో మైలరం ముత్తమ్మ మరణించారు. బుడిగే గౌతమి నర్సింగరావు వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తన సొంత నిధులతో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కటకం కృష్ణమూర్తి, గిరేడ్డి నరసింహారెడ్డి, కొల రాములు, గిరెడ్డి రాజిరెడ్డి, బండి బాలయ్య, ఇట్టప్ప శ్రీనివాస్, సోప్పరిమధు, బండ బాలసిద్ధులు, గుణగంటి సైదులు, ఎండి రషీద్, సాగర్లకనకయ్య, సంగీమల్లేష్, వాకిటి బాబు, మైలారం నర్సింహులు, బర్ల ఈదయ్య, బర్ల శివయ్య, మైలారం సాయిబాబా, మైలారం మధు, మైలారంస్వామి, మైలారం బాబు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

పట్టణకేంద్రానికి చెందిన మామిడి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుని కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ నెమిలే కేదారిగౌడ్ శుక్రవారం రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌటే నరసింగరావు, పంది బాలయ్య, బెడిదకృష్ణ,గౌటే మల్లేష్ ,డప్పు చిన్న, సట్టునాని, చెరుకు నర్సింహులు, చెరుకుకట్నకర్, గౌటే బాబు, ఉప్పరి శంకరయ్య గౌటే నర్సయ్య పిండికూర మకయ్య మహేష్, మామిడి చంద్రమౌళి రవి కనుగంటి మధు, విజయ్, అవినాష్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై కేబినేట్ సబ్ కమిటీ నిర్ణయాన్ని ఖండిస్తున్నాం

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-భువనగిరి

రైతు భరోసా విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత ఖండించారు. శుక్రవారం ఆమె మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అనేక అబద్దాలతో ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ అడుగడుగునా ప్రతి రంగాన్ని నష్టాల్లోకి నెట్టేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందన్నారు. ముఖ్యంగా రైతులను హరిగోస పెడుతున్న ఈ ప్రభుత్వం ఇప్పటికీ పంట పెట్టుబడి సాయంపై స్పష్టతనివ్వకపోగా దరఖాస్తు చేస్తేనే భరోసా అనే మాట చెప్తున్నారన్నారు. ఇది ఏమాత్రం మంచి చర్య కాదన్నారు. రైతన్నకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు . దరఖాస్తు చేస్తేనే రైతు భరోసా అంటే ప్రభుత్వాన్ని చేయి చాచి అడుక్కోవాలని పరోక్షంగా చెప్తున్నట్టేనని ఆరోపించారు. అంటే ఒక రైతును భిక్షగాడిని చేయడమే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యమా? అని ప్రశ్నించారు. రైతుకు ధైర్యాన్ని ఇవ్వడం మరచి రైతును అడుక్కునే స్థాయికి దిగజార్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం 'ఏదు ఏడ్చిన వ్యవసాయం- రైతు ఏడ్చిన రాజ్యం' నిలవదంటారన్నారు. ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రతి నిధులకు నచ్చకపోయినా రేవంత్‌రెడ్డి నిర్ణయాలకు తలొగ్గక తప్పడం లేదన్నారు. ఏదేమైనా వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రతి ఐదెకరాలకు ఒక రైతు వేదిక, శాటిలైట్ సర్వేతో పాటు ఏఈఓ ద్వారా లెక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటిని ఉపయోగించి ప్రభుత్వమే నిర్ణయం తీసుకుని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా కార్యక్రమాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేస్తేనే భరోసా అంటే అడుక్కుంటేనే ఇస్తామని పరోక్షంగా రైతుని అవమానించినట్టే... త్వరలోనే రైతుకు అనుకూలమైనటువంటి నిర్ణయాన్ని తీసుకుని ఎటువంటి జాప్యం చేయకుండా వెంటనే రైతు భరోసా హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఆరేండ్లుగా లేని బాధ ఇప్పుడే ఎందుకు వచ్చిందని, హామీని నిలబెట్టుకోవాలని, చిత్తశుద్ధి ఉంటే ఎప్పుడో అమలుకు వచ్చేదన్నారు. గత ప్రభుత్వం ఆరు సంవత్సరాలుగా వ్యవసాయ భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్ని ఎకరాలు ఉన్నా రైతుబంధు పథకాన్ని అందించిందన్నారు.తద్వారా లక్షల ఎకరాల బీడు భూములు సాగులోకి వచ్చాయని, తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు.

మాజీ మంత్రిని కలిసిన చింతల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



హైదరాబాదులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, బూడిద భిక్షమయ్యగౌడ్ పాల్గొన్నారు.

జిల్లా పాలనాధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని కలెక్టర్ హనుమంతరావు ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో డీసీపీ రాజేష్‌చంద్ర, రెవెన్యూ అదనపుకలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్‌ప్రసాద్, ఎంపీడీవోలు, తహసీల్దార్ ,ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులందరూ కలిసి కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారు నోటుబుక్స్, పెన్నులను కలెక్టర్ స్వీకరించారు.



ముద్దసాని నర్సింహారెడ్డికి ఘన నివాళి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని మొగిలిపాకకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ముద్దసాని నర్సింహారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఆయన మృతదేహంపై పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రవాణాశాఖ జిల్లా అధికారి యాస సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, మామిడి సత్తిరెడ్డి,మొగిలిపాక గోపాల్, ముద్దసాని చందురెడ్డి, పల్స సతీష్‌గౌడ్,జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని పాదాల వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీద రవీందర్‌గౌడ్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి ,కౌన్సిలర్లు బూడిద సురేందర్ ,ఆవుల మమతా సాయియాదవ్, దండేబోయిన అనిల్ యాదవ్ ,నాయకులు గుణగంటి బాబురావు ,పేరబోయిన సత్యనారాయణ ,గ్యాధపాక క్రాంతి,అంకం నర్సింహ, దేవ పూజ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

25వ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది.తతఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మంగ పాండరీ, తిరుపతిలు మాట్లాడుతూ తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ, రమేశ్ , వెంకటేశం పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని సుంకిశాలకు చెందిన రాచమళ్ళ లింగయ్య అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబానికి పైళ్ల శాలిని, వెంకట్‌రెడ్డి వారి తల్లి తండ్రులు పైళ్ల సత్యనారాయణరెడ్డి రమణమ్మ ల జ్ఞాపకార్థం రూ.10 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి,మంచోజు పరిపూర్ణ చారి,ఈతాప రాములు,ఈతాప మల్లేశం,కొమ్మగాని జంగయ్య, ఎండి.జహంగీర్, మొగిలిపాక నర్సింహ,పైళ్ల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర శాసనం తేవాలి

- సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-చౌటుప్పల్

భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర శాసనం తీసుకురావాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలో భవన నిర్మాణ కార్మికసంఘం సభ్యత్వాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.54 రకాల పనులు చేస్తున్నకార్మిక వర్గానికి ప్రభుత్వం వెల్ఫేర్‌బోర్డు ద్వారా సేవలు అందించాలన్నారు. కార్మిక వర్గం నుండి వసూలైన రూపాయలు ప్రతిపైసా కార్మికులకే ఖర్చు చేయాలని డిమాండ్‌చేశారు. మేస్త్రీలు, పార కూలీ, మహిళా కార్మికులకు ఉచితంగా కార్డులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్మికులు ప్రమాదాలకు గురవుతున్న సందర్భంలో వెల్ఫేర్‌బోర్డు నిధుల ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించాలని తెలిపారు. ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుని కుటుంబానికి 30 లక్షల రూపాయలు అందజేయాలన్నారు. వారి పిల్లలకు విద్య, వైద్యానికి ప్రభుత్వం ఆదుకొని వారి కుటుంబాలకు అండగా ఉండాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, నాయకులు కలకుంట్ల శివకుమార్, బత్తుల దాసు, నెల్లికంటి నర్సింహా, గజ్జెల రాజు, గుణమోని స్వామి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.



భవిష్యత్తుకు మార్గం చూపించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్తుకు మంచి మార్గాన్ని చూపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు.మున్సిపల్.పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎన్ఆర్ఐ బండారు మయూర్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు 20 డిజిటల్ తరగతులకు స్మార్ట్ టీవీలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలకు ఆర్థికంగా ఉన్నవారు సహకరించినట్లయితే ప్రభుత్వ పాఠశాల మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.12వ వార్డు భావణాఋషిపేటలో అంగన్‌వాడీ బిల్డింగ్‌ను ప్రారంభించారు.అనంతరం పలు వార్డులలో పర్యటించి పలు అభివృద్ధి పనులపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.త్వరలో అభివృద్ధి పనులను చేపడతామని అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తుందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని, ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమపథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు.మండల సమాఖ్యకు మంజూరైన మహిలా శక్తి ట్రాక్టర్‌ను ప్రారంభించి మహిళలకు అందజేశారు.ఎంపీడీఓ కార్యాలయంలో లబ్దిదారులకు రూ.16.82లక్షల విలువచేసే (45 సీఎంఆర్ఎఫ్ చెక్కులు) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మెన్ తడక రమేష్, భారత లవకుమార్, కర్నాటి బాలరాజు, మరి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం



నవతెలంగాణ-భువనగిరి

పారా లీగల్ వాలంటీర్లు న్యాయ సేవ సంస్థకు ప్రజలకు వారధిల ఉండి చట్టపరమైన ప్రజల హక్కుల సాధికారతకు దోహదపడాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు తెలిపారు. శుక్రవారంభువనగిరిలోని పెన్షనర్స్ భవనంలో పిల్లల స్నేహ పూర్వక న్యాయ సేవల పథకంపై ఏర్పాటు చేసిన యూనిట్ సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలు ప్రజలకు చేరువలో ఉండేటట్లు మరియు శిక్షణను పూర్తి చేసుకొని నిస్వార్థంగ సేవలు అందించాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత పారా లీగల్ వాలంటీర్ల విధులు, వారి సేవల విధానాలు, బాలల సంరక్షణకు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా అందించవలసిన సేవలు, బాలలకై ఏర్పాటుచేసిన పథకం అమలులో అందించాల్సిన సేవలు, బాధ్యతల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు బి.హరినాథ్, కె.జయ, న్యాయ వాది ఎస్.రమేష్‌కుమార్, భువనగిరి జైలు సూపరింటెండెంట్ నెహ్రూ, చీఫ్ న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, డిప్యూటీ న్యాయ సహాయన్యాయవాదులు జి.శంకర్, సహాయ న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. రాజశేఖర్, జి.నాగరాజు, ప్రకాశ్‌రెడ్డిలు రాజ్యాంగం, దత్తత, జ్యూవెనిల్ జస్టిస్ చట్టం, క్రిమినల్ చట్టాలు, ఖైదీల హక్కులు, సంబంధిత చట్టాలు, మహిళలపై లైంగిక వేధింపులు -శిక్షలు, ఆస్తి హక్కులు మొదలగు చట్టాలపై శిక్షణ అందజేశారు.వివిధ వర్గాల నుండి పారాలీగల్ వాలంటీర్లుగా గుర్తింపబడిన అభ్యర్థులు పాల్గొన్నారు.

నేడు గుట్టలో టీఈఈ 1104డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

విద్యుత్ శాఖ టీఈఈ 1104 ప్రతి సంవత్సరం ఆవిష్కరించే పవర్‌మెన్ డైరీ ఆవిష్కరణను శనివారం యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి జి.సాయిబాబా తెలిపారు.శుక్రవారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డైరీ ఆవిష్కరణతో పాటు విద్యుత్ శాఖ టీఈ ఈ 1104 యూనియన్ ఆవిర్భవించి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు కూడా ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,విశిష్ట అతిథులుగా పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,చామల కిరణ్ కుమార్‌రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,శాసన మండల సభ్యులు కోదండరెడ్డి హాజరవుతారన్నారు.రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యక్రమం జరుగుతుందని అన్ని విద్యుత్ విభాగాల నుండి హోదాలో ఉన్న నాయకులు కార్మిక సోదర సోదరీమణులు విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి, కార్యదర్శి ఎస్.అమర్‌నాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జే.వెంకటేష్,భువనగిరి, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

వాకింగ్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రేణిగుంట్ల విటల్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి జిల్లా కేంద్రంలోని రాంనగర్ వాకింగ్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రేణిగుంట్ల విటల్‌ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ క్లబ్ ఎలక్షను రెండేండ్లకోసారి జరుగుతాయని, క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు కొనసాగిస్తామని తెలిపారు.నిరంతరం వ్యాయామం చేయడానికి డ్రెస్‌కోడ్‌తో వాకింగ్‌క్లబ్ కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాడెం రాజశేఖర్, చామల వెంకటనారాయణరెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, మల్లికార్జునాచారి, పంజాల రాజు, గునుగుంట్ల శ్రీనివాస్, సబర్ కార్ వెంకటేష్, మందడి జనార్దన్‌రెడ్డి, మందడి శ్రీనివాస్‌రెడ్డి, రాచర్ల వెంకటేష్, కొల్లోజు హరికిషన్, పాకాల ఇస్తారి, పడాల భాస్కర్, కొండా శ్రీనివాస్, బోర్ర కిష్టయ్య, గోదా శ్రీనివాస్, కీసరి ఉపేందర్‌రెడ్డి, పోలీస్ యాదగిరి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మోటకొండూర్

ప్రతి ఖాతాదారుడు పీఎంజెజెబివై,పిఎంఎస్బివై ఇన్సూరెన్స్‌లు చేయించుకోవాలని, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయవచ్చని కెనరా బ్యాంక్ మేనేజర్ సి.శాంతరాజు అన్నారు.మండలపరిధిలోని కాటేపల్లి గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి) ఎన్జీవో ఆధ్వర్యంలో బ్యాంకులపై సైబర్‌నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్‌టీ కౌన్సిలర్ మల్లయ్య మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఖాతాదారుడు పీఎం జెజెబివై,పీఎంఎస్‌బీవై, సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన మొదలైనవి బ్యాంకుల ద్వారా లబ్దిపొందాలన్నారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ గురించి వ్యక్తిగత వివరాలను ఓటీపీలను ఎవరికి తెలియజేయొద్దన్నారు.మేనేజర్ మాట్లాడుతూ ఆన్లైన్ మెసేజ్‌లు వస్తుంటాయని, అధికవడ్డీకి ఆశపడితే సైబర్‌నేరాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, ఎస్ఎస్‌టి కౌన్సిలర్ నోముల ప్రవీణ్,కారోబార్ కవిత ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల గేటుని యథావిధిగా ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపల్.పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల గేటును తొలగించి రహదారిలో కట్టడాలను నిర్మించాలని యథావిధిగా గేటు నిర్మించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆపార్టీ మండల, పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి,దుబ్బాక జగన్ మాట్లాడుతూ పోచంపల్లి పట్టణకేంద్రంలో పాఠశాల నిర్మాణం చేసినప్పటి నుండి ఉన్న దారిని తీసేసి అక్కడ గోడ నిర్మాణం చేపట్టారన్నారు.కొన్నేండ్లుగా ఉన్న దారిని తొలగించి గోడ నిర్మాణం చేపట్టారని దానివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా గేటు నిర్మాణాన్ని యథావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ,సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించగా తాత్కాలికంగా పనులు నిలిపివేశారన్నారు.పాఠశాలకు సెలవులు వచ్చిన సందర్భంలో తిరిగి గోడ నిర్మాణాన్ని పూర్తిగా నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈవిషయమై డీఈఓ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి సభ్యులు ప్రసాదం విష్ణు,మంచాల మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియారాజు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట పట్టణం, యాదగిరిపల్లి మూడవ వార్డు శుక్రవారం, ఇటీవల చనిపోయిన మందోజు లక్ష్మి కుటుంబాన్ని బూడిద నాగరాజు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల గణేష్, మోత్కుపల్లి నవీన్, ఆకుల శ్రీశైలం, తుపాకుల సాయి కుమార్, భాస్కర్, బాలస్వామి, శివ, ప్రశాంత్ పాల్గొన్నారు.

భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరులో...

భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ అన్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల, సామాజిక సమరసత వేదిక సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.ప్రముఖ సంఘ సంస్కర్త అయిన తన భర్త జ్యోతిబా పూలే వద్ద ఇంట్లోనే చదువు నేర్చుకొని, ఉపాధ్యాయ శిక్షణ పొంది మహిళా పాఠశాలలను స్థాపించిన భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని అని శంకర్ అన్నారు. తన భర్తతో పాటు "సత్య శోధక్ సమాజ్" సంస్థ ద్వారా సమాజములోని సతీసహగమనం వంటి దురాచారాలకు, మూఢాచారలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపారు. తాను స్వయంగా "మహిళా సేవాదళ్" అనే సంస్థ ద్వారా స్త్రీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, మహదేవుని కృష్ణమూర్తి, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళలపై జరుగుతున్న దాడులకు, హత్యలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళల హక్కులకై ఐక్యంగా పోరాడుదామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చినారు.ఐద్వా భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మండలంలోని చీమల కొండూరు, ముస్త్యాలపల్లి, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు కొండ హైమావతి, మండల కమిటీ సభ్యురాలు బోడ సరిత, పల్లెర్ల పద్మ ఆయా గ్రామాలకు సంబంధించిన పల్లెర్ల సోనీ, మంగళపల్లి సప్న, జిల్లా కవిత, పల్లెర్ల చంద్రమ్మ, బొజ్జ అలివేలు, గౌటి మంజుల, ఎడ్ల అండాలు, మాకొల్ల రజిత, ఎడ్ల ప్రవళిక, గోడ మాధవి, మమత, పల్లెర్ల రేణుక, సరూప, శ్యామల, విజయ, కృష్ణవేణి, నర్సమ్మ, బాలమ్మ, నరసమ్మ , లావణ్య, చంద్రమ్మ, నర్సమ్మ, అండాలు, పోచమ్మ, కళమ్మ, మాధవి, లావణ్య, ముత్తమ్మ, మమత, కిష్టమ్మ, రేణుక పాల్గొన్నారు.

అదేవిధంగా సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, బీసీ సంక్షేమశాఖ అధికారి యాదయ్య ,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి: ఆనాటి సమాజంలో ఉన్న అసమానతలను ధిక్కరించి ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట యోధురాలు సావిత్రిబాయిపూలే సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నం పట్ల కృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య దాసరి మంజుల, చింతల శివ, వల్లపు దాసు రాంబాబు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో

శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో మహిళా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన దేశంలో స్త్రీ విద్య నిషేధం ఉన్నటువంటి కాలంలో, స్త్రీ జాతి ఒక బానిస లాగా ఉన్నటువంటి కాలంలో స్త్రీలు చదువుకుంటేనే విజ్ఞానవంతులవుతారన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వయసు ప్రిన్సిపల్ డాక్టర్ జి రమేష్, మహిళ ఉపాధ్యాయులు జి స్నేహలత సుమలత లక్ష్మీ లత లక్ష్మి, డాక్టర్ బి.జగన్నాథం, యు రామకృష్ణ, బి.పాండురంగం, కనక బాలరాజు మొదలగు లెక్చరర్లు పాల్గొన్నారు.



భువనగిరిలో..



చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్: సావిత్రిబాయిపూలే మహిళల విద్య కోసం ఎంతో కృషిచేశారని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి తెలిపారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు దొడ్డ అండాలు, బత్తుల జయమ్మ, నాయకురాళ్లు చింతకింది శారద, సునంద పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

హమాలీ రేట్ల జీవో విడుదల చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పెరిగిన సివిల్ సప్లై హమాలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. నాలుగవ తేదీ పదవ నెల 2024 నా చేసుకున్న ఒప్పందం ప్రకారం జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు హమాలీల రేట్లు క్వింటాల్కు 26 నుండి 35కు పెంచాలని, 350 కిలోల బేల్ బండిల్ ఒక్కంటికి ఎగుమతి దిగుమతి 200 రూపాయలు పెంచాలన్నారు. హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యం కనిపించాలని బోనస్ 6500 నుండి పదివేలకు పెంచి చెల్లించాలన్నారు. రిటైర్ అయిన హమాలీలకు పిఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సైదులు పండగ వెంకన్న గోపి జక్కుల మల్లయ్య బాలు బిక్షం వెంకన్న పాల్గొన్నారు.

'మట్టి మాఫియాకు అండగా అధికారులు'

నవతెలంగాణ-కోదాడరూరల్



మట్టి మాఫియాకు అండగా అధికార పార్టీ నాయకులు, అధికారులు నిలుస్తున్నారని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 29న కూచిపూడి ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారని రైతులు అడ్డుకుని రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేయగా.. పంచనామా చేసిన అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పట్టుబడిన వాహనాలు ఘటనా స్థలంలో గానీ సంబంధిత కార్యాలయాల్లో గానీ లేకపోవడం పరిస్థితికి అద్దంపడుతుందన్నారు. సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శెట్టి చంద్రయ్య, శెట్టి రమేష్, వెంకటేశ్వర్లు, గోపి,మోహన్ సాయి, భువన చంద్ర, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు

- మాత ,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి
- గ్రామాలలో ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-కట్టంగూర్

ధరణి పోర్టల్ లో అన్ని మాడ్యూల్స్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం ఆమె మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ ను పరిశీలించారు. పోర్టల్ లో వివిధ మాడ్యూల్స్ కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులను, ఫైళ్లను ఆమె పరిశీలించి తహసిల్దార్ ప్రసాద్ కు తగుసూచనలు చేశారు.భూములకు సంబంధించి ఇప్పటివరకు సంతకం చేయని ఖాతాలను గ్రామం వారిగా పరిశీలించాలని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల



పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవ దరఖాస్తులను సైతం ఆమె సమీక్షించి వేగవంతం చేయాలని చెప్పారు.అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్థానికంగా ప్రసవాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని , గత నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టంగూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శిశు మరణాలు సంభవించడం పట్ల ఆమె స్పందిస్తూ తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించి ప్రసవం సందర్భంగా ఇబ్బందులు పడకుండా, ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. శిశు మరణాలు తగ్గించేందుకు ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం తీసుకోవడంపై గర్భిణీ లకు అవగాహన కల్పించాలన్నారు.ఎంపిడిఓ జ్ఞాన ప్రకాష్ తో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ఇటీవల గ్రామాలలో వీధి కుక్కల బారిన పడేవారి సంఖ్య పెరుగుతున్నదని, వీటిని తగ్గించేందుకు పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని చెప్పారు. ఈ తనిఖీలో తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ , వైద్యాధికారి శ్వేత,నాయబ్ తహసిల్దార్ సుకన్య ఆర్. ఐ కుమార్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

పీహెచ్‌సీ డాక్టర్లు సమయపాలన పాటించాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



ప్రజల ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని ప్రభుత్వ వైద్యులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన చికిత్స అందితే ప్రజలు ప్రైవేటు ఆర్ఎంపీలను ఆశ్రయించొద్దన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రాథమిక చికిత్స అందక చాలామంది చనిపోతున్నారన్నారు. మీపై ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్దేశించిన సమయంలో సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. పీహెచ్‌సీ సెంటర్ ని సిహెచ్‌సీ సెంటర్‌గా మారుస్తామని తెలిపారు.. ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేయగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను సందర్శించి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంతమంది విద్యార్థులుచదు వుతు న్నారు, హాస్టల్లో ఎంతమంది వి ద్యార్థులు ఉంటున్నారనే వి షయాలకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలకు కిచెన్ షెడ్, డైనింగ్ హాలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని మంజూరు చేయించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాళ్లను సన్మానం చేశారు. ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్నారని చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి మీ తల్లిదండ్రుల పేరు ఈ ప్రాంత పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుగులోతు దేవా సింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఇస్రాత్ ఉన్నిసా, భవాని సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, పానగంటి వెంకటయ్య, గజ్జల శివారెడ్డి, అంగిరేకుల పాండు, ఏరెడ్ల నారాయణరెడ్డి, వీరమల్ల సందీప్ గౌడ్, మహిళ నాయకురాలు బిరుదోజు యాదమ్మ పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధిలో ఆలేరును అగ్రగామిగా నిలబెడతా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రవ్యాప్తంగా క్రీడల అభివృద్ధిలో ఆలేరును తఅగ్రబాగాన నిలిపేందుకు కృషి చేస్తానని, అందుకొరకు క్రీడాకారులను తయారు చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య సేవలు ప్రశంసనీయమని, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం లక్ష్మీ గార్డెన్‌లో పూల నాగయ్య ఉద్యోగ విరమణ మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్ బండ్రు శోభారాణి,మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడా అభివృద్ధి కొరకు, ఆలేరు ప్రాంతం అగ్ర భాగాన నిలిపేందుకు కృషి చేసిన పూల నాగయ్య సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులను తయారు చేసేందుకు మరింత సహకారం అందిస్తానన్నారు. డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పూలనాగయ్యను గజమాలతో సన్మానించారు. ఆహ్వానితులు పలువురు పూల నాగయ్యను శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి



ఏసీపీ రమేష్‌కుమార్, సీఐలు కొండల్‌రావు, రమేష్, ఎస్సై రజనీకర్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ కొలుపుల కమలాకర్, పలు పార్టీల నాయకులు పల్లె శ్రీనివాసు, రేగు బాల నర్సయ్య, పుట్ట మల్లేశం, కొరుకొప్పుల కిష్టయ్య చీర శ్రీశైలం, చెక్క వెంకటేశు, నీలం పద్మ వెంకటస్వామి, ఉపాధ్యాయ సంఘం నాయకులు మంద సోమరాజు, పరిగెల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జూకంటి పౌలు, గిరిరాజు వెంకటయ్య, జూకంటి ఉప్పలయ్య, బీబీనగర్ లక్ష్మణ్, బొమ్మ కంటి బాలరాజు, తుంగకుమార్, మార్కెట్ డైరెక్టర్ ఎగిడి యాదగిరి,కె వెంకటేశ్వరరాజు, ఎజాజు, దూడల అనిత, ఎండి బాబా, పూల శ్రావణ్ ,చింటూ, ఆలేటి బాలరాజు, చింతకింది మల్లయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు గడసంతుల మధుసూదన్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పని చేయాలి

- డీఈఓ కె.సత్యనారాయణ

నవతెలంగాణ-వలిగొండ

ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పనిచేయాలని డీఈఓ కె. సత్యనారాయణ అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వము మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులనుద్దేశించి డీఈవో పాల్గొని మాట్లాడారు.సంఘసంస్కర్త మహిళల విద్య కోసం మొట్టమొదటగా దేశంలోనే బాలికల పాఠశాలను స్థాపించి విద్యాభ్యాసం చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తూ ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈఓ పాల్గొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ అధ్యక్షత వహించారు.పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు జే.విజయనిర్మల,సీహెచ్.కవిత, చంద్రకళ,వై.విమల, కె.లక్ష్మీ, ఎం.శారదలను సన్మానించారు.పాఠశాల ఉపాధ్యాయులు నాగేందర్,సైదారెడ్డి, శ్రీనివాస్,మల్లేశం, జిలాని వెంకటేశం, వెంకటేశ్వర్లు, లింగయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. ఐద్వా, డీవైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారని చెప్పారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని దీనికి మహిళలందరూ మద్దతు తెలిపాలని కోరారు. అనంతరం ఉత్తమ ముగ్గులు వేసిన సరితా, భాగ్యమ్మ, ఉపేంద్ర లకు బహుమతులు అందజేశారు పోటీలో పాల్గొన్న వారందరికీ కాన్సోలేషన్ బహుమతులు అం దజేశారు. ఈ కార్యక్రమంలోఐద్వా జిల్లా అధ్యక్షరాలు పోలేబోయిన వరలక్ష్మి, సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు,యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి ఐద్వా నాయకురాలు గాదె పద్మ, అరుణ, కౌసల్య, పాదురీ గోవర్ధన, ఊర్మిల,ఎస్ కె మున్నిసాబేగం, మణెమ్మ నిర్మల, కోడి రెక్క మల్లయ్య, వాడపల్లి రమేష్, రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు మిర్యాలగూడ దామరచర్ల మండల కార్యదర్శిలు మనీ వీరన్న డియర్ కమిటీ సభ్యులు బురాన్ తరుణ్ మౌనిక ప్రసన్న నాగభూషణ కవిత సరస్వతి గీత మల్లీ స్వాతి రేణుక పల్లవి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా దక్కేన...?

- వానాకాలం, యాసంగి సీజన్లకు కందని పెట్టుబడి సాయం
- అభిప్రాయాలు ఓవైపు,....నిధుల భారం మరోవైపు
- కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కాంగ్రెస్ సర్కార్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అన్నదాతలకు కీలకమైన రైతు భరోసా అమలు చేయకపోవడంపై కొంతకాలంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నది.వానాకాలం, యాసంగి సీజన్లకు పెట్టుబడి సాయం అందకపోవడంతో ఈసారైనా రైతు భరోసా దక్కేనా అని రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం సర్వే ఎప్పుడు పూర్తి చేయాలి? ఎప్పుడు రైతుబంధు నిధులు విడుదల చేయాలి? గత ప్రభుత్వాల్లో కొనసాగిన రైతుబంధు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తాదా లేదనేది సందిగ్ధంలో పడింది. గుట్టలకు, చెట్లకు, పుట్టలకు, రోడ్లకు, ఇటుక బట్టిలా స్థలాలకు ,వెంచర్లకు రైతుబంధు పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు వృధాచేసిందని గతంలో కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత పార్లమెంట్ ఎన్నికల ముందు రైతు బంధు పూర్తిస్థాయిలో రైతులకు అందలేదు. రైతుబంధులో మార్పులు చేయాలని ప్రస్తుతం ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.దీనిపై నేటికి ఎలాంటి ప్రకటన లేదు ఫలితంగా రైతుబంధు అమల్లో అనుమానాలు నెలకొన్నాయి. రైతుబంధును ప్రభుత్వం రైతు భరోసా పేరుతో మండలస్థాయిలో రైతుల అభిప్రాయాలు తీసుకుంది. రైతు భరోసా రైతుఖాతాలో వేయకుండా రుణమాఫీపై దృష్టి సారించి ప్రభుత్వం రైతుభరోసాను పట్టించుకోకపోవడంతో రైతులకు పెట్టుబడి సాయం అందకుండా పోయింది.రూ.2 లక్షల.రుణమాఫీ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు వెలివెత్తాయి. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండానే ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతుందని ప్రతిపక్షాలు విమర్శించాయి. ప్రభుత్వం అధికారుల నుంచి నివేదికలు తీసుకొని రైతులకు భరోసా కల్పించకపోవడం ఎంతవరకు సమాజమని రైతులు, రైతు సంఘాలు నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడులకు రైతులకు భరోసా కల్పించకపోవడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వానాకాలం, యాసంగికి నేటికీ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించలేకపోయింది. ప్రభుత్వం ఏడాది పాలన అవుతున్న రైతు భరోసాపై అతీగతీ లేదు.రైతు భరోసా ముందుకు వెళ్లాలంటే ఎన్ని ఎకరాలకు ఇవ్వాలనే దానిపై కటాఫ్ ప్రకటించాల్సి ఉంది.అప్పటి ప్రభుత్వం భూమి ఎంత ఉన్న ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం ఎంతవరకు తగ్గించాలి.. ఎన్ని ఎకరాలకు



ఇవ్వాలని తేల్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం డైలామాలో ఉన్నట్లు అభిప్రాయాలు.. ఓవైపు ...నిధుల భారం మరోవైపు?ప్రభుత్వం సేకరిస్తున్న అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. కొంతమంది 15 ఎకరాల వరకు రైతు భరోసా కల్పించాలని మరికొంతమంది 10 ఎకరాల వరకు 7 ఎకరాల వరకు ఇవ్వాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు .భూమి ఎంత ఉన్న గత ప్రభుత్వ ఇచ్చిన విధంగానే ఇవ్వాలని డిమాండ్ కూడా వ్యక్తమవుతుంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11 సార్లు రైతుబంధు. అమలు చేసింది. ప్రతిసీజన్‌లో వేలకోట్ల రూపాయలను రైతుబంధు ఇచ్చింది. రైతు భరోసపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు కనీసం యాసంగి పంటకైనా పెట్టుబడి సాయం అందిస్తారా అనే సందిగ్ధం ఏర్పడింది. ఈ ఖరీఫ్‌లో భారీ వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోయారు .రైతు భరోస కాంగ్రెస్ ప్రభుత్వం అదునంగా ఎకరాకు 2500 అంటే మొత్తం ఎకరానికి 7,500 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడంతో ఎంతో ఆశపడిన రైతులు గత ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించుకుంటే రైతులకు నిరాశే ఎదురైంది. ఈ రెండు సీజన్లలో రైతుల భరోసా నిర్ణయం జరుగుతుందా లేక వాయిదా వేస్తారా అన్న అనుమానాల్లో రైతుల్లో ఉన్నాయి.వాస్తవానికి అయితే ఈ వానాకాలంలో జూన్ నెలాఖరులో రైతుభరోసా రావాల్సి ఉంది. రైతు భరోసా రైతు ఖాతాలో పడకపోవడం ముఖ్యమంత్రి దసరా లోపు రైతు భరోసా రైతు ఖాతాలో వేస్తున్నామని చెప్పినప్పటికీ రైతుఖాతాలో పడకపోవడంతో రైతులలో నిరాశ ఎదురైంది.రైతు రుణమాఫీ కింద రూ.2లక్షల చొప్పున 35 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్లు మాఫీ చేయడం కొంత ఊరట కానీ ఇక 25 లక్షల మందికి రుణమాఫీ కావాల్సి ఉంది. చాలా మంది రైతులకు ఖాతాలలో డబ్బులు పడినట్టు సమాచారం.కానీ అకౌంట్‌లో మాత్రం జమ కాలేదు.దీంతో కొత్త రుణాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంపై కసరత్తు ప్రారంభించింది సంక్రాంతి పండుగ తర్వాత ఇస్తామని మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే వెల్లడించింది.అందులో అనేక కొర్రీలు పెడుతున్నట్లు సమాచారం.

షరతులు లేకుండా రైతు రుణమాఫీ, రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాలో వేయాలి

మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి



షరతులు లేకుండా రైతు రుణమాఫీ, రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాలో వేయాలి. ఎన్నికలకు ముందు బ్యాంకులలో రూ.2 లక్షల రుణము తీసుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తి స్థా యిలో అమలుకాలేదు. రైతుబంధు, రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.7500 కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు ఖాతాలో వేస్తాము చెప్పి వానాకాలం, యాసంగి పెట్టుబడి సహాయం. ఏడాది పూర్తయినా రైతు భరోసా ఒక్క పైసా రైతుఖాతాలో వేసిన దాఖలాలు లేవు.బీఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు 11సార్లు .రైతుబంధు సంవత్సరానికి రెండు పంటలకు షరతుల్లేకుండా రైతులఖాతాల్లో వేసింది.

రైతులకు ప్రభుత్వ సహాయం అందేనా

రైతు దయాకర్ రెడ్డి




రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడం రైతు భరోసా అందకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నికల ముందు ఎకరానికి రూ.7500 ఇస్తామని ప్రకటించడంతో ఎంతో ఆశపడిన రైతులు ప్రభుత్వ నిర్ణయం ప్రకటించకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు.ఈ రెండు సీజన్లలో రైతుభరోసాపై నిర్ణయం జరుగుతుందా లేదా వాయిదా వేస్తారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికల ముందు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ. రైతు భరోసా హామీని వెంటనే అమలు చేసి రైతు ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

అందని రైతుభరోసా

రైతు-వారాల అంజిరెడ్డి



రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తయినా వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి రైతుభరోసా అందలేదు.రుణమాఫీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలి

- జయంతి వేడుకలు ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే తో కలిసి ఎంతోమందికి విద్యను అందించిన మహనీయులు అన్నారు. మన దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యా యురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయంగా మారరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, శంకర్ రెడ్డి, బెజ్జం సాయి, ముదిరెడ్డి నర్శిరెడ్డి, ఏడుకొండలు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పాల్గొని మాట్లాడారు.

కేవీపీఎస్ఆధ్వర్యంలో

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక



నర్రా రాఘవరెడ్డి భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ త్యాగం, సేవ, క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరుగా నిలిచిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.

ఐఎన్‌టీయస్ లెవెల్ వన్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ టెస్ట్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ వన్‌లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మెన్ శ్రీధర్ విద్యలు అన్నారు. గణితంలో 74 మంది, సైన్స్ లో 31 మంది, ఇంగ్లీషులో 31 మంది, జనరల్ నాలెడ్జ్ లో 55 మంది, రీజనింగ్ లో 9 మంది విద్యార్థులు ఫిబ్రవరి 2న జరగబోయే లెవెల్ 2కి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీ పరీక్షలు దోహదం చేస్తాయని అన్నారు. ఆయనతోపాటు డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్ నాగేంద్ర, కో-ఆర్డినేటర్ ఉపేంద్ర, ప్రిన్సిపాల్ కుసుమ, ఇన్చార్జ్ సునీత, డీన్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్రంపోడుతండా లిఫ్ట్ చైర్మెన్‌గా రమావత్ నాగునాయక్

నవతెలంగాణ-మఠంపల్లి



మండల పరిధిలోని గుర్రంపోడు తండా లిఫ్ట్ చైర్మెన్‌గా రూపవత్ నాగునాయక్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మఠంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ లసహకారంతో లిఫ్టును, కాలువలను బాగు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఇస్లావత్ చెన్న నాయక్, రమావత్ లచ్చిరాం నాయక్, మాజీ ఎంపీటీసీ బొడక్కా నాయక్, మూడవత్ యాంకూ నాయక్, రామావత్ శివాజీ నాయక్,కేతావత్ మోహన్ నాయక్, కేతావత్ భగవాన్ నాయక్, మూడవత్ మోతిలాల్ నాయక్, మాజీ వార్డు మెంబర్స్ రమావత్ మోహన్ నాయక్, మూడవ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాములు మృతి

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకుడు చింతల రాములు మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన భౌతిక కాయంపై జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కార్యదర్శి కొమ్ము విజయకుమార్, మండల కమిటీ సభ్యుడు శిగ వెంకన్న, సీనియర్ నాయకులు చిన్నబోయిన వీరయ్య, పగిడిమరి శేఖర్, సిగశ్రీను, శిగ రవి, బూర్గుల లలిత, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పిచ్చయ్య ఆశయసాధనకు కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలోనే నడిచిన పారుపల్లి పిచ్చయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పారుపల్లి పిచ్చయ్య 22వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రైతుల పంటకి గిట్టుబాటు ధర కోసం, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొనాలని వ్యవసాయ కూలీలకు తగిన కూలి దక్కాలని, పేదలకు మెరుగైన వైద్యం అందాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరంతరం పోరాడిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నరసింహాచారి, శాఖ సభ్యులు గోపరాజు, పూర్ణావతి, శ్రీనివాస్, వెంగల్‌రెడ్డి, మట్టారెడ్డి, గోపి, కృష్ణమూర్తి, శాఖమూరి పాండయ్య, సీతారామరాజు, చిన్న గోపాలరావు, నాగరాణి, శేషమ్మ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో సహా పంక్తి భోజనాలు



నవతెలంగాణ-నకిరేకల్

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పన్నాల గూడెంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతి నిధులు పన్నాల శశికళ, సుంకి మణెమ్మ రాంపల్లి ఇందిర, చౌగోని పుష్పలత, గురుజ స్వరూప, సుంకు రేణుక, సంఘం విజయ, శ్యామల, రమాదేవి, చిలక శాంత, దోమలపల్లి విజయ, పన్నాల లక్ష్మి పాల్గొన్నారు.



సామజిక,ఆర్థిక,అసమానతలకు విరుగుడు విద్యే

- కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సామజిక రాజకీయ ఆర్థిక అసమానతలకు విరుగుడు విద్య మాత్రమేనని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. శనివారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డికొమరయ్య భవనంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుధర్మశాస్త్రం శాసనంగా ఆ రోజుల్లో వేదాలు చదివితే నాలుక తెగ్గోసేవారని, వింటే చెవులలో సిసం పోశారని, అంతిమంగా నిమ్నజాతులకు విద్యకు దూరం చేశారని తెలిపారు. అది గ్రహించిన మహాత్మా జ్యోతిభపులే సావిత్రి బయికి చదువులు నేర్పించి పాఠశాలను స్థాపించి స్త్రీలకు విద్యానందించిన ధీశాలి వీరవనితా సావిత్రి బాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమం లో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా, బొల్లు రవీందర్, నాయకులు పరిపూర్ణాచారీ, ఏరపుల యాదయ్య ,పుప్పాల మట్టయ్య, పాలడుగు ఎల్లయ్య పాల్గొన్నారు.

పోలీసు భద్రత స్కీమ్‌తో భరోసా

- భద్రత స్కీమ్ చెక్కు అందజేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

పోలీసు సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత పథకం నిలుస్తున్నదని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సూర్యాపేట ఆర్మ్‌డ్ రిజర్వ్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కుటుంబ సభ్యులకు శుక్రవారం స్థానిక యస్పీ కార్యాలయంలో పోలీసు భద్రత స్కీమ్ ద్వారా వారికి నగదు చెక్కును అందజేసి మాట్లాడారు. సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసట ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు,ఏ.ఓ మంజు భార్గవి పాల్గొన్నారు.

ఈ-వేస్ట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ మున్సిపల్ పరిధిలో ఈ- వేస్ట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ- వేస్ట్ ప్లాంట్ ఏర్పాటు విషయమై శుక్రవారం ఆమె మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఈ- వేస్ట్ మేనేజ్మెంట్ ప్రతినిధి విజయకుమార్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో తన చాంబర్లో సమీక్షించారు. ముఖ్యంగా పనికి రాని ఎలక్ట్రానిక్ సామాగ్రిని ఎక్కడపడితే అక్కడ పడవేయడం వల్ల పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని,దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయని,ఇలాంటి పనికి రాని ఎలక్ట్రానిక్ వేస్ట్ ను సరైన విధంగా తొలగించేందుకు ఈ- వేస్ట్ మేనేజ్మెంట్ బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా పనికిరాని ఎలక్ట్రానిక్ డివైస్లను ఇళ్ళు, వ్యాపారులు, సంస్థల నుంచి సేకరించడం ,అలా సేకరించిన ఈ- వేస్ట్ అంతటిని వేరువేరుగా చేసి తిరిగి ఉపయోగించే వాటిని వేరుగా చేయడం ,వాటి అన్నింటిని ఎలాంటి ప్రమాదం లేకుండా భద్రతగా డిస్పోస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో భాగంగా ఆయా పట్టణాలలో ఏర్పాటు చేసిన ఈ- వేస్ట్ ప్లాంట్ల పై అధ్యయనం చేసిన తర్వాత నల్గొండలో సైతం ఈ- వేస్ట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆమె ఈ -వేస్ట్ మేనేజ్మెంట్ ప్రతినిధులతో సమీక్షించారు. ఇందులో భాగంగా ముందుగా ప్రజలకు ఈ- వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించడం, ఈ -వేస్ట్ రీసైకిలింగ్ చేయడం దాని ప్రాముఖ్యతను తెలియజేయడం వంటి అంశాలతో పాటు, ఇలా చేయడం వల్ల కలిగే లాభాలు, కాలుష్యాన్ని అరికట్టడం వంటివి చేయవచ్చని తెలిపారు. ఈ- వేస్ట్ ప్రతినిధి విజయ్ కుమార్, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈ -వేస్ట్ మేనేజ్మెంట్ నుండి జూనియర్ సైంటిస్ట్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడగు ప్రభావతి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చదువుకోవాలని అప్పుడే అభివృద్ధి చెందుతారని భావించి మొట్టమొదటిగా పాఠశాల ఏర్పాటు చేసి అందరికి విద్య అందించారని కొనియాడారు. మహిళా సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని ఆమె ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబొయిన వరలక్ష్మి, ఆ పార్టీ వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు ఐద్వా నాయకురాలు గాదె పద్మ అరుణ, కౌసల్య, పాదురీ గోవర్ధనా, ఊర్మిల,ఎస్ కె మున్నిసాబేగం, మణెమ్మ, నిర్మల, కోడి రెక్క మల్లయ్య, వాడపల్లి రమేష్, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సమ్మెపై అధికారులు స్పందించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు పెంచిన కూలిరేట్ల జీఓను విడుదలచేయాలని మూడు రోజులుగా హమాలీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని ఎఐటీయుసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎమ్‌డి.ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. పెంచిన కూలిరేట్ల జీఓ విడుదలచేయాలని కార్పొరేషన్ రాష్ట్ర కమిషనర్, సంబంధిత అధికారులకు డిసెంబర్ 18,2024న సమ్మె నోటీసు ఇచ్చినా నేటికీ స్పందించలేదన్నారు.కార్మికులు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, నాయకులు టంగుటూరి రాములు, రెహమాన్, యాదయ్య, సైదులు, శంకరయ్య, ఈశ్వర్, వెంకటయ్య, లింగస్వామి, శ్రీకాంత్, సంజీవ, స్వామి, మహేశ్ పాల్గొన్నారు.

ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట యోధురాలు సావిత్రిబాయిపూలే

- ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సభ్యురాలు మమత
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులకు సన్మానం



నవతెలంగాణ-రామన్నపేట

అసమానతలను ధిక్కరించి ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట దివిటి సావిత్రిబాయిపూలే అని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత అన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయిపూలే 194వ జయంతి సందర్భంగా మహిళా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిగా అనగారిన వర్గం ఆడపిల్లలకు చదువు నేర్పించి, చైతన్యం తీసుకొచ్చి వెలుగులు నింపిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కళాశాల మహిళా అధ్యాపకులు నిర్మల, కరుణ, కవిత, నాగమణి, రాజేశ్వరి, ఉమారాణి, మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్, మండల నాయకులు భూక్యాసంతోష్, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి గంటేపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, గట్టు నరేష్, గొరిగే ధనలక్ష్మి పాల్గొన్నారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ కుమార్, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్.భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి, చాడ కిషన్ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, గుజ్జ యుగంధర్ రావు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, పల్లె ప్రవీణ్ రెడ్డి, వలమల కృష్ణ, నూకల యుగంధర్ రెడ్డి కేటీఆర్‌ని కలిసి ఘనంగా సత్కరించారు.



ఆర్డీఆర్‌ను కలిసిన పిల్లలమర్రి నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని దామన్న నివాసంలో పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి తో కలిసి వారు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు గవ్వా వెంకట్ రెడ్డి, మాలి మధుసూదన్ రెడ్డి, సైదులు ఉన్నారు.

మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీలోని 4వ వార్డులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంటోంది. మున్సిపాలిటీ సిబ్బందికి ఫోన్ చేయగా చేయగా వచ్చి తీస్తారు. కానీ సాయంత్రం వచ్చి తీసుకొని పోరు. దానితో కోళ్లు పందులు వచ్చి ఆ చెత్తచెదారాన్ని చిల్లంకల్లం చేస్తున్నాయని, దానితో ఇక్కడి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని వార్డు ప్రజలు తెలుపుతున్నారు. 20 ఏండ్ల కింద కట్టిన మురికి కాలువ చిన్నదిగా ఉండి మురికి నీరు సరిగా వెళ్లక వర్షాలు వచ్చినప్పుడు మురికి నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందని, మురికి కాలువను పెద్దదిగా చేయాలని ఎన్నోసార్లు వార్డు ప్రజాప్రతినిధికి మరియు మున్సిపాలిటీకి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకునే నాథుడు లేరని, బిల్లులు వసూలు చేయడంలో చూపించేటువంటి శ్రద్ధ పరిపాలనలో లేదంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మున్సిపాలిటీ వారు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ నెల 5న ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్

నవతెలంగాణ-సూర్యాపేట

బాల, బాలికలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 11,15. చెస్ టోర్నమెంట్ ను ఈనెల 5 న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు అండర్ 11, 15 బాల, బాలికలకు స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి షీల్డ్స్, మెడల్స్ ,ప్రశంస పత్రాలు ఇస్తామని తెలిపారు. ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తామని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలన్నారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ సెల్.9394753343 కు సంప్రదించాలన్నారు.

25వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తమ సమస్యలను పరిష్కరించాలని సమగ్రశిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరుకుంది. దేశ తొలి ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మొలిగురి కృష్ణ ,బొమ్మగాని రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా దినోత్సవం సందర్భంగా మా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి తక్షణమే డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత, ఐటికాల రమేష్, సాయిలు, ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్య, చంద్రమౌళి,యాదయ్య పాల్గొన్నారు.

దినసరి కూలీల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల భవన నిర్మాణ దినసరి కూలీల సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు.చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం నాడు భవన నిర్మాణ దినసరి కూలీల సమావేశం జరిపారు.నూతన సంఘం అధ్యక్షులుగా సింగపాక అండాలు, ప్రధాన కార్యదర్శిగా బొబ్బలి కవిత, ఉపాధ్యక్షులుగా దయ్యాల పద్మ ,వజ్జిరి దేవి ,సహాయ కార్యదర్శులుగా జిట్ట రజిత, నల్లగొండ రేణుక, కోశాధికారిగా పోకల అరుణ, మరో పది మంది కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసినట్లు నగేష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మంచాల సుగుణ, కోళ్ళ లక్ష్మి, చిత్రగంటి పద్మ ,పోలిపాక దుర్గ, హేమలత ,అంజమ్మ, కృష్ణవేణి ,కళావతి తదితరులు పాల్గొన్నారు.

పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డుకు చెందిన కాడింగు నాగలక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఆరో వార్డు చెందిన కప్పల నాగరాజు, ఐదో వార్డు చెందిన సయ్యద్, ఊట్కూరి రవి, రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నకిరేకంటి వెంకన్నను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కంచర్ల బ్రహ్మాచారి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మూసి రోడ్డులో నివాసం ఉంటున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ మాజీ చైర్మన్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కంచర్ల బ్రహ్మాచారి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పెంచిన హమాలీల రేట్ల జీవో విడుదల చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

పెంచిన హమాలీల రేట్ల జీవో విడుదల చేసి గత సంవత్సర కాలంగా పెండింగ్ ఉన్న ఏరియర్స్ కలిపి చెల్లించాలని ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి వల్ల దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల మూడవరోజు సమ్మె సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలోని సివిల్ సప్లయి గోడౌన్ ముందు హమాలీలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందన్నరు. గతంలో సివిల్ సప్లయి కమిషనర్ కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీవో అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. పెరిగిన రెట్ల ప్రకారం జీవో అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నరు. రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు అంగన్వాడీ సెంటర్లకు ఎండీఎం పిల్లలకు జరుగుతున్న ఇబ్బందులకు కారణం కమిషనర్ అన్నారు. ఒప్పుకున్న రెట్ల ఒప్పంద జీవో 3 నెలలు ఐనా అమలు చెకపోవడం ఏంటని మండిపడ్డారు. అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటిన నేటికి కూడా కొత్త రేట్లు అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ప్రజలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే జీవో విడుదల చేసి సమ్మె విరమింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, నాంపల్లి మేస్త్రి కృష్ణయ్య, పూల శ్రీనివాస్, రఘు, ఆనంద్, విజయ్, రామలింగం, మోహన్, సైదులు, అంజి, శివ, గణేష్, అయోధ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడే సోషల్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను ఈనెల 4న ఉదయం 10 గంటలకు నల్లగొండ లోని మిర్యాలగూడ రోడ్డు లో ఉన్న ప్రభుత్వ డైట్ కళాశాలలో నిర్వహించనున్నామని సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షులు నల్ల మేకల. వెంకయ్య, ప్రధాన కార్యదర్శి లొట్టపల్లి కోటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళా హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం

నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ రూరల్

సావిత్రిబాయిపూలే 194వ జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్నిమండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శిరీష సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు శిరీష, మాధవి, చంద్రకళ లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, జల్ రాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : సావిత్రిబాయి పూలే సేవలు అపూర్వం అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. అదంపతుల సేవలను, త్యాగాలను ఆయన గుర్తు చేసుకున్నారు.భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పు కోసం సావిత్రిబాయిపూలే పునాది వేశారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించారు. అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం ఆయన పేర్కొన్నారు.

మండలంలోని పెద్దగూడెం జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు చిన నారాయణరెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయ రాళ్ల అయిన చంద్రకళ,అరుణ, ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేపాల అశోక్, చంద్రశేఖర్, మధుబాబు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే దంపతులు చేసిన పోరాటం, తెగువ స్ఫూర్తి దాయక మని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు అన్నారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ రామకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళల విద్యా సాధికారతకు నిరంతర కృషి చేసిన మహిళా సావిత్రీ బాయి పూలే అని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వార్డెన్ కొల్లు బాలకృష్ణ అన్నారు. మండల కేంద్రం లోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి, ఆశ్రమ పాఠశాలలో బోధిస్తున్న మహిళా సిబ్బందికు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధీరావత్ బాలోజీ నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు కూన్ రెడ్డి రామ్ రెడ్డి, కృష్ణ, సైదులు, సంధ్య, శాంతి, షహీన్ , ఏఎన్ఎం జ్యోతి, వర్కర్లు సాంబయ్య, నాగేందర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర

త్రిపురారం : దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా మారి మహిళల జీవితాలు మార్చిన మహిళా సావిత్రిబాయిపూలే అని వక్తలు కొనియాడారు.శుక్రవారం మండల కేంద్రంలో ని ఎంపీడీఓ కార్యాలయం లో ప్రభుత్వ ఆదేశాను సారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకను మండల అధికారులు, ఉపాధ్యాయులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను అధికారులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ విజయ కుమారి, మండల విద్యాధికారి రవి నాయక్, ఏపీ ఓ అశోక్ ఉపాధ్యాయులు విష్ణు కుమార్, రవి, దశరథ, పాల్గొన్నారు.

మండల పరిధిలో ఉన్న స్థానిక ఆల్ఫా ఉన్నత పాఠశాల లో సావిత్రి బా పూలే 194 జయంతి వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాతిమా ఉన్నిసా, ప్రధానోపాధ్యాయులు సలీం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాపూలే మహిళల విద్య కోసం ఎన్నో విధాల కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : సంఘసంస్కర్త, మహిళా సాధికారిత కోసం కృషి చేసిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, కాంగ్రెస్ నాయకులు గడుసు సుధీర్ రెడ్డి,బొల్లోజు వెంకటాచారి, టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డి, తండు గిరిబాబు, మధురెడ్డి, కత్తుల వెంకన్న, సతీష్, శంకర్, సంజయ్, అశోక్, అబ్రహం, జగదీష్, వెంకట్ ఉన్నారు.

మర్రిగూడ : భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్యసూపరిండెంట్ సయ్యద్ యాకూబ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాగర్జున సాగర్ : నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లోని ఎస్ఎస్ఆర్ మోడల్ హై స్కూల్ లో సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . నందికొండ మున్సిపాలిటీ బీసీ సంఘం అధ్యక్షులు ఎస్ రామదాసు పాల్గొని మహిళ ఉపాధ్యాయులైన భాగ్య, వరలక్ష్మి, అజయ్ రాణి, వజ్రా లను పాఠశాల హెచ్ఎం శేషు, బీసీ సంఘం అధ్యక్షులు రామదాసు , ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సాగర్ బీసీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు .అనంతరం పాఠశాల కళాశాలలోని మహిళా ఉపాధ్యాయురాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కళాశాల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీభూపతి అంజయ్య,మాజీ సర్పంచ్‌లు గన్నపురెడ్డి లక్ష్మారెడ్డి,అల్లి సైదులు,మాజీ యంపిటీసి నోముల జనార్ధన్ యాదవ్,జిల్లా నాయకులు పెరుమాండ్ల నరేష్,మండల అధికార ప్రతినిధి బోడ విజయ్,మండల సహాయ కార్యదర్శి నిమ్మల క్రిష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడ దానయ్య,పడాల రమేష్,మండల నాయకులు నరహరి,వేముల ఇద్దయ్య,కడారి అంజయ్య,రాచకొండ యంపిటీసి,అడ్లూరు కంటెస్టెడ్ యంపిటీసి గరిగంటి శంకర్,జాలోనిగూడెం,తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్‌లో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జెల్లా కుశలవ, కొంగరి సురేష్, దొంత లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ లలిత పాల్గొన్నారు.

బహుజన మహాసభ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ జిల్లా అధ్యక్షులు చెట్టుపల్లి కాశీరాం, నాయకులు గాజుల శ్రీనివాస్, బొల్లికొండ లింగయ్య, తిరుగుడు రవి, అక్కినపల్లి వీరస్వామి, జరీనా, బొల్లికొండ జ్యోతి, చెట్టుపల్లి సువర్ణ, గజ్జి రవి పాల్గొన్నారు.

ఉద్దీపన విద్యాసం పాఠశాలలో

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ప్రముఖ విద్యావేత్త ఉద్దీపన పాఠశాల కన్సల్టెంట్ డాక్టర్ కే ఎస్ ఆనందన్ పాఠశాల హెచ్ఎం గంగాధర భద్రయ్య సత్కరించారు. విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా సావిత్రిబాయి పూలే డాక్యుమెంటరీని చూపించారు.ఈ కార్యక్రమంలో ఉద్దీపన అకాడమిక్ కోఆర్డినేటర్ కె రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికర్ మాధవి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిలక రాజు శ్రీనివాస్, పద్మజ, కోణం శ్రీనివాస్, ఇందిర, కవిత, శైలజ, మంజుల ,సైదులు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : అణగారిన వర్గాల మహిళల జీవితాలలో చీకట్లను ప్రారదోలి వెలుగులు నింపిన అక్షరజ్యోతి చదువులతల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీసీ యువజన సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ మాట్లాడుతూ మహిళలు విద్య ద్వారానే సామాజిక చైతన్య వంతులై తమ హక్కులు సాధించుకుంటారని భావించి మహిళల విద్యకోసం 1848లో పాఠశాల స్థాపించి ఎంతోమంది మహిళలకు విద్యనేర్పిన తొలి ఉపాధ్యాయురాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, రాము, అనిల్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు సన్మానంచేశారు.. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటాచారి, సందీప్, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కనగల్ మండలం, చెట్ల చెన్నారం గ్రామానికి చెందిన కాటేపల్లి శేఖర్ ఇటీవల తాటి చెట్టుపై నుండి పడి గాయపడ్డాడు. . కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న సహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, కుటుంబాని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు,బల్గూరి వెంకన్న మరియు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ, నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల గోపాల్, చెట్లచెన్నారం గీత కార్మిక సంఘం సభ్యులు ధనమ్మ. హరికృష్ణ మంజులపాల్గొన్నారు.

రిటైర్డ్ ఐబి ఈఈ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రామన్నపేట

రిటైర్డ్ ఐ బి ఈ ఈ బొడ్డు సురేందర్ రావు, ఆరోగ్యశాఖ ఉద్యోగి కొమ్ము వెంకటేశం శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వారా ప్రజలకు సేవ చేయడానికి పార్టీలోకి వచ్చానన్నారు. పార్టీ రానున్న స్థానిక ఎన్నికలలో పోటీ చెయ్యమని పార్టీ ఆదేశిస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. పార్టీ మండల



అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న రమేష్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి జమీరోద్దీన్, ఆకవరపు మధుబాబు, జెల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, మహమ్మద్ రెహాన్, గోదాసు శ్రీమన్నారాయణ, బత్తుల కృష్ణ గౌడ్, నల్ల వెంకటరెడ్డి, బట్టే సంతోష్ కుమార్, తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండలంలోని మాధవరం గ్రామంలో శుక్రవారం భవనిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షులు ఎస్.కె దస్తగిరి సమక్షంలో కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా ఎస్కే సైదా, కార్యదర్శిగా గంధం నాగరాజు, కోశాధికారిగా ఎస్ ప్రసాద్, సహాయ కార్యదర్శిగా ఎస్.కె నాగుల్, ఉపాధ్యక్షులుగా రఫీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్య క్షుడు ఎస్కే దస్తగిరి, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్రబాబు, టౌన్ కమిటీ అధ్యక్షుడు పల్లి నాగరాజు, గ్రామ సీనియర్ కమిటీ అధ్యక్షుడు మామిడి గురవయ్య పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బాలు నాయక్ టీఎస్ యూటీఎఫ్ నూతన క్యాలెండర్-2025ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నోముల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఫజల్ ఖాన్, రమేష్, మల్లికా, రజిని, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో గల శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి సాయికృష్ణ హజారే, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. 18 ఏండ్లలోపు పిల్లలు వాహనాలు నడప రాదని, పిల్లలు వాహనాలు నడపడం వలన జరిగే అనర్థాలను, ప్రమాదాల గురించి వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ఓవర్‌లోడు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు సేఫ్టీ మెథడ్స్ వాహనాలు, ఇన్సూరెన్స్, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని, సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు పాండాల రాజ్‌కుమార్‌గౌడ్, దొమ్మాటి శ్రీశైలం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బుద్ధవనం శిల్పాలు ఆకట్టుకున్నాయి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ బుద్ధవనంలోని బౌద్ధ శిల్పాలు తమనేంతో ఆకట్టుకున్నాయి అని విదేశీ బౌద్ధ పరిశోధకులు సారా కెన్డర్ లైన్, ప్రొ. జాఫ్రిషా అన్నారు. బౌద్ధ ప్రదర్శనశాలల నిపుణులైన న్యూజిలాండ్కు చెందిన సారా ఆస్ట్రేలియాకు చెందిన ప్రొ. జాఫ్రిషా ఇంకా, హాంకాంగ్ నుంచి వచ్చిన మరో ఇద్దరు బౌద్ధ పరిశోధకులు నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించినట్టు బుద్ధవనం కన్సల్టెంట్ డా.ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. ఆయన, బుద్ధ వనంలోని వివిధ విభాగాలు, మహాస్తూపం చుట్టూ ఉన్న శిలా శిల్పాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారులు దమ్మచారి శాసన, డా. రవి చంద్ర, డి. ఆర్. శ్యాంసుందర్ రావు, సిబ్బంది విష్ణు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ భాషానైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి

నవతెలంగాణ-అర్వపల్లి

విద్యార్థులు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకొని రాణించాలని మండల విద్యాధికారి బాలు నాయక్ కోరారు. శుక్రవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్, ఉపన్యాస పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్ సైదులు, కోకన్వీనర్ వర్దల్లి కృష్ణ ఆంగ్ల ఉపాధ్యాయులు విమల, నాగరాజు, లక్ష్మీనారాయణ, రెహానా బేగం పాల్గొన్నారు.

హాలియా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

- ప్రజలకు అందుబాటులోకి ఉంటూ ఉత్తమ సేవలు అందించాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-హాలియా

హాలియా పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఎస్పీ శరత్‌చంద్రపవార్ సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతులు గురించి ఎస్ఐను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్‌హెచ్ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.



దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట మిర్యాలగూడ డి.యస్.పి రాజశేఖర రాజు, సీఐ జనార్ధన్, ఎస్ఐ సతీష్ రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు పూలే



నవతెలంగాణ-పెద్దవూర

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహనీయు రాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా చిత్ర పఠానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మహిళా ఉపాధ్యాయులను ఘన సన్మానం చేసి మాట్లాడారు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే దంపతులు చేసిన పోరాటం, తెగువ స్ఫూర్తి దాయక మని తెలిపారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు.

ప్రాంతీయప్రతినిధి నల్లగొండ: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్, సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో సామాజిక పరివర్తన విప్లవకారిణి సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులు అర్పించారు. క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని తెలంగాణ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించిన దృష్ట్యా శుక్రవారం ఆర్ట్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ డా మద్దిలేటి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పరివర్తనకు విద్యను సాధనంగా మలచి యావత్తు దేశ గర్వించదగ్గ స్ఫూర్తిదాయకమైన పాత్రను ఆమె పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డా మారం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని ప్రకాశింపజేసి మార్పును సాధించే సాధనం విద్య అని, ప్రతి ఒక్కరూ మహనీయుల చరిత్రలను అధ్యయనం చేసి వారి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్ అధ్యాపకులు డా దోమల రమేష్, జి. నరసింహ, అనిత, సబీనా హెరాల్డ్, కళ్యాణి పాల్గొన్నారు. డా మాధురి, డా తిరుమల, డా రూప, డా సత్తిరెడ్డి, డా మహేందర్, డా రాంచందర్ గౌడ్, కళ్యాణి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోతిలాల్ వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి: మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నాంపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల దామెర లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సేవా కార్యక్రమాలను స్మరించుకుంటూ మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు మండల యాదగిరి, తల్లోజు ప్రవీణ్ చారి ఆర్థిక సహకారంతో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, మహేష్, ఉజ్వల, శ్రవణ్, శిరీష, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియా : ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి లో శుక్రవారం మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల,అస్మతార బేగం,జి మాధవి, దివ్యలక్ష్మి, ఓ సరిత ఉపాధ్యాయురాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమారెడ్డి కార్యక్రమంలో రామకృష్ణ, చింతల వెంకటేశ్వర్లు,సైదులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశాంత్ కుమార్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ నాయకులు ముండ్ల గిరి కాంతయ్య,రాష్ట్ర నాయకురాలు పెరుమల్ల ధనమ్మ, తుళ్ళ ఉన్న,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, సామాజిక నాయకులు , సమా కోటయ్య, వణరసి వెంకటయ్య,అనేపాక భిక్షం,ఆనంద్,ఎలీషా రావు,ఉబ్బని రవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అన్ని యూనియన్ల సంఘాల ఇంజనీర్స్ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కాంట్రాక్టర్స్ కలిసి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మారం శ్రీనివాస్ ఇంజనీర్స్ నాయకులు రవీందర్ రెడ్డి ఆంజనేయులు రాజేశ్వరరావు, షఫీ, నరేందర్ రెడ్డి, తోట వెంకటేశ్వర్లు, సైదులు, రిజ్వాన్, సత్తార్ ఏఈలు బాలు, అమర్ సింగ్, హరికిషన్, ఏఈ ప్రభాకర్, శివ, రవీందర్, నవీన్ రెడ్డి, నాగమణి, పద్మ, సీతారాములు, కృష్ణ, ఉదయ చారి, ఎల్లయ్య చారి, ప్రసాద్, విజయ శేఖర్, నరసింహులు ఉన్నారు.

దేవరకొండ: సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం దేవరకొండ మండల కార్యదర్శి జ్యోతి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సావిత్రిబాయి ఆశలను భవిష్యత్తులో మహిళలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం డి సమీనా, ఎండి గౌసియా బేగం ,పర్వీనా, ధనమ్మ, అలివేలు, మగ్గం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య ,బిజిలీ లింగయ్య, ఎండి రహీం, ఓడపల్లి యాదగిరి, పి. జ్యోతి, వెంకటయ్య ,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా దామరచర్లలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు వృత్తిపట్ల అంకిత బావం పెంచుకొని, బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రతి మహిళా ఉపాధ్యాయులు ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని బాలికల జీవితాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి అరుణ, సరిత, పద్మ పాల్గొన్నారు.

ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో

ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో దామరచర్ల లో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేశాను. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరన్న , విష్ణు ,రాహుల్ ,చరణ్ ,జగన్ ,శంకర్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు..

మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగా-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని కూనూరు గ్రామంలో చెరువు నిండి అలుగు పోస్తున్న సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ అంకర్ల మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ డోకె బాలకృష్ణ, నాయకులు, గ్రామస్తులు వడి కర్ణాకర్, శ్రీనివాస్, చందర్ రావు, బుగ్గశంకర్, గుండ్లరాములు, వడి మహేష్, వడ్లకొండ పాండు, దొమ్మాటి రాములు,పాశంరాంచందర్, మాటూరి రాములు, బుగ్గ రాములు, బుగ్గ బలరాం పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండల వనరులకేంద్రంలో విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గురువారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్ని అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయులు అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.పాఠశాలలో కనీస వసతులు ప్రభుత్వం కల్పిస్తున్నందున ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకుంటూ, మన పాఠశాలకు వచ్చేటటువంటి బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి శాశక్తుల ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు.మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి మాట్లాడుతూ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయ యొక్క సమస్యలు సాధించడానికి ముందుంటుందని,రాష్ట్రంలో ఉపాధ్యాయుల అభ్యున్నతికి పాటుపడేది ఎల్లప్పుడూ ముందుండి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గడ్డంభాస్కర్,వడ్యాబిక్కు, మేడి యాదయ్య గౌరవ అధ్యక్షులు శ్రీపతి నర్సయ్య,భాస్కర్‌రెడ్డి,విజయమ్మ,నరేష్ రెడ్డి,లింగయ్య, లక్ష్మణ్‌నాయక్,తేజ,ఉస్మాన్,విశ్వనాథం, సరిత,వెంకటేశ్వరరావు,దేవేందర్,భాస్కర్, నాగమణి,వసంత,మారయ్య,శ్రీదేవి,రమణి, జానకి,వేణు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని కలిసిన రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

సూర్యాపేట మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గుంటగంట్ల జగదీశ్‌రెడ్డిని శుక్రవారం మదర్‌డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రచ్చటెక్నాలజీస్ క్యాలెండర్‌ను అందజేశారు.

మొక్కలతోనే మానవ మనుగడ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మొక్కలతోనే మానవ మనుగడ కొనసాగుతుందనినల్గొండ మండల విద్యాధికారి కత్తుల అరుంధతి పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా క్లీన్ హెూం -గ్రీన్ హెూం ప్రోగ్రాం ఆర్గనైజర్ అదిమళ్ళ మణిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయుల చేత డాన్ బోస్కో పాఠశాల ఆవరణలో మామిడి పండ్ల మొక్కలు నాటారు..ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ నిరంతరం పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతున్న ఆదిమల్ల మణి రాజును అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణలో మనందరం భాగస్వాములు కావాలని దానికి పరిష్కారం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. అప్పుడే మనకు స్వచ్ఛమైన గాలి లభిస్తుందని విరివిగా వర్షాలు కురుస్తాయనీ., సమృద్ధి పంటలు పండుతాయని, భూతాపం చల్లారుతుందనీ. పండ్ల మొక్కలు నాటడం వల్ల పశు పక్షాదులకు ఆహారము, ఆశ్రమం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మల్లెపల్లి కాశయ్య, సుధాకర్రెడ్డి, ప్రమీల,సుశీల,ఇంద్రకంటి కవిత, మైనంశ్రీలత, పిడి విమల, పిడి కవిత పాల్గొన్నారు.

పర్టిలైజర్ షాపులో రూ.40 వేలు చోరీ

నవతెలంగాణ -పెద్దవూర

మండల కేంద్రం లోని ఒక పర్టి లైజర్ షాపులో 40 వేలు చోరికి గురైన సంఘట మండలం లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం రాత్రి పెద్దవూర గ్రామంలోని వై జంక్షన్ సమీపంలో గల ఆంజనేయ అగ్రిమార్ట్ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులో గుర్తుతెలియని దొంగలు షాపు యొక్క వెనకవైపు గల రేకులను కట్ చేసి షాపులోకి వెళ్లి కౌంటర్ ని పగులగొట్టి అందులో నుండి సుమారు 40 వేల రూపాయలను ఎత్తుకెళ్లారు. ఆ షాపుకు పక్కనే చిరంజీవి అను అతని హార్డ్వేర్ షాప్ లో, సతీష్ అను అతని బైక్ మెకానిక్ షాప్ లో కూడా గుర్తుతెలియని దొంగలు షాపు వెనకవైపు గల రేకులను పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించారు కానీ నగదు, ఇతర విలువైన వస్తువులు కానీ తీసుకువెళ్లలేదు. ఆంజనేయ అగ్రిమార్ట్ షాప్ యజమాని మైనేని గిరిధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా రాత్రిపూట దొంగతనాలు జరుగుతున్నందున షాపు యజమానులు కౌంటర్లలో అధిక మొత్తంలో డబ్బులు పెట్టడం కానీ షాపులో విలువైన వస్తువులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని పెద్దవూర ఎస్ఐ సూచించారు.

వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ సాధించిపెట్టిన ఘనత మంద కృష్ణ మాదిగదే

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ సాధించిపెట్టిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బూడిద జానీ మాదిగ అన్నారు.శుక్రవారం, యాదగిరి గుట్ట మండలం సాదువేల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లక్ష్మి నారాయణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉప కులాలను జనాభా నిష్పత్తిగా ఏబీసీడీగా వర్గీకరణ చేయాలని 30 ఏండ్ల నుండి పోరాడుతున్నారన్నారు.మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమలతో సబ్బండా వర్గాల ప్రజలకోసం, చిన్నపిల్లల గుండె జబ్బుల కోసం అప్పుడున్న ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి తో కొట్లాడి ఆరోగ్య శ్రీ సృష్టించిది మంద కృష్ణ మాదిగేనన్నారు.ఫిబ్రవరి నెలలో జరిగే హైదరాబాద్‌లో వేయి డప్పులు లక్షల గొంతులు భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. అన్ని గ్రామాలలో నూతన కమిటీలను వేస్తున్నామన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇంజ కనకయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా ఇంజ నవీన్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఇంజ కిషన్‌మాదిగ, ఉపాధ్యక్షుడిగా జాలిగాం కిరణ్ మాదిగలను నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంచు ప్రేమ్‌మాదిగ, మండల కార్యదర్శి బొల్లారం నాగరాజు , సుంచు సిద్దు మాదిగ, ఇంజ కుమార స్వామి , ఇంజ శ్రీను మాదిగ, జాలిగాం శ్రీకాంత్ , ఇంజ సిద్దులు మాదిగ, ఇంజ యాకయ్య మాదిగ, ఇంజ నరసయ్య, ఇంజ బానుప్రసాద్, ఇంజశివకుమార్, జాలిగాం విజయ్, ఇంజరాజు, ఇంజ కరుణాకర్‌మాదిగ, ఇంజకోరి మాదిగ, జాలిగాం శుశాంత్‌మాదిగ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-చిలుకూరు

మండల స్థాయి ఈఎల్‌టీపీ ఆంగ్ల ఒలంపియాడ్‌లో విద్యార్థులు ప్రతిభచూపడం హర్షించదగ్గ విషయమని ఎంఈఓ ఎం గురవయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జెడ్పీహెచ్ఎస్ బేతవోలు నుండి బి శ్రీలక్ష్మి ప్రథమ బహుమతి, రామాపురం జెడ్పీహెచ్ఎస్ నుండి ఎం.సంజన ద్వితీయ బహుమతి, ఆంగ్ల ఒలంపియాడులో జెడ్పీహెచ్ఎస్ బేతవోలు విద్యార్థి సిహెచ్ నవదీప్ ప్రథమ బహుమతి, జెడ్పీహెచ్ఎస్ చిలుకూరు విద్యార్థి బి.రవి కుమార్ ద్వితీయ బహుమతి వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు సిహెచ్ కోదండరామయ్య పాల్గొన్నారు.

చదువుకుంటున్న ప్రతి మహిళకూ ఆదర్శం సావిత్రి బాయిఫూలే

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



దేశంలో మహిళలకు చదువుకునే హక్కు ఉందని చాటిచెప్పి ఎందరో మహిళలను విద్యావంతుల్ని చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు.శుక్రవారం సావిత్రి బాయిఫూలే 194వ జయంతి సందర్భంగా పోచంపల్లి నారాయణగిరి మోడల్‌స్కూల్‌లో ఫూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఇన్‌చార్జి ఇక్రముల్లా, సతీష్ అగర్వాల్, స్వప్న, పోతగల నర్సింహ, నరేష్, ప్రశాంత్, భాస్కర్, అరవింద్, అన్వర్, బాలు, కరుణాకర్, రాము,స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



బొమ్మలరామారంలో..



మోటకొండూర్‌లో..

మోటకొండూర్: సావిత్రి బాయిఫూలే జయంతిని చామాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. గత సంవత్సరం 2024 పాఠశాలకు 100 శాతం హాజరైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,పాఠశాల ఏఈపీఎస్ చైర్మెన్ పుర్మఅమృత, ఉపాధ్యాయులు నాగరాజు, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ దేవేంద్ర పాల్గొన్నారు.

మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్‌యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు ఆధ్వర్యంలో ఫూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగయ్యగౌడ్, కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్‌రెడ్డి, ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, కాంబోజునాగరాజు మాజీ వార్డుసభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లిమధు, కొల్లూరి రంజిత్, గవ్వల సిద్ధులు, బాల్ద మధు, ఆలేటి ఉమేష్, భూమండ ప్రశాంత్, శ్రీకాంత్, నవీన్, సాయికిరణ్, కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన జహంగీర్, రేగు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : స్త్రీ సమాజానికి నిరంతరం కృషి చేసిన దేశానికి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండలకేంద్రంలో తెలంగాణ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండలఇన్‌చార్జి పూజారి సైదులు, బుర్రఅనిల్ కుమార్ , గూడెపు పాండు, నాగులపల్లి బీరప్ప, సురేష్, దామోదర్, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయిఫూలే అని ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి నిర్మల జ్యోతి అన్నారు.మండలంలోని మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, భవాని, ఆశ్రీత, వనిత, మంజుల, జ్యోతి, రేఖరెడ్డి, నిర్మల, ఇందిరా, లక్ష్మి, శైలజ, శివాపార్వతి హారతి, పావని, అనిత, శ్రీలత, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: మండలంలోని అంకిరెడ్డిగూడెం మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రముఖ సామాజిక సంఘ సంస్కర్త సవిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందర్ని అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చెన్నూరి బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ భరత్ పయ్యావుల,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.సరిత,అధ్యాపకులు, ఉపాధ్యాయులు ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ : పట్టణ కేంద్రంలో శాఖ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామ్‌చందర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, దుబ్బ దానయ్య, కొండూరుసాయి, సంగిశెట్టి క్రిస్టఫర్, పిట్టల ఆంజనేయులు, ఎస్.మధు,అశోక్, కందుల అంజయ్య, చంద్రశేఖర్ ,రాఘవేందర్, శ్రీకాంత్, నర్సింహ పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.చిన్నారి విద్యార్థినులు సావిత్రి బాయిపూలే వేషధారణతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ బండి వీణాఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, మహిళా ఉపాధ్యాయురాళ్ళ, విద్యార్థులు పాల్గొన్నారు.

చందన పాఠశాలలో: పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు స్వప్న, పద్మ, గీత, రేణుక, అర్చన, కవిత, జగదీశ్వరి, శ్రీలత, రమ, లావణ్య పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పసునూరు గ్రామంలోని మోడల్ స్కూల్లో స్థానిక ఎస్సై ఐలయ్య ఆధ్వర్యంలో డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి మాట్లాడారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి చంద్రబాబు కానిస్టేబుల్స్ శ్రీనివాస్ ఎల్లయ్య రాము వీరు నాయక్ కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య గోపయ్య కృష్ణ చారి గురులింగం నాగార్జున పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలోని జేఎంజె ఉన్నత పాఠశాలలో శుక్రవారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, రాచకొండ ఎల్బీనగర్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ సోమనాథ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్ల దాటిన విద్యార్థులు మాత్రమే డ్రైవింగ్ చేయాలని, లైసెన్స్ ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దని తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఇటీవల కొన్ని చిన్న తప్పిదముల వల్ల ఎంత పెద్దనష్టాలు జరుగుతాయని,బాధిత కుటుంబాల గురించి వివరించారు.మైనర్ విద్యార్థులు ,వెహికల్స్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ జయ భార్గవి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవి, శ్రావణ్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్యనగర్‌లో సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం కాటమయ్య నగర్‌లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సీపీఐ(ఎం) నాయకులు మొరిగాడి రమేష్ ఆధ్వర్యంలో కాటమయ్య నగర్‌కాలనీకి చెందిన ప్రజలు వినతిపత్రం అందజేశారు.కాటమయ్య బస్తీలో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టాలని, మురుగుకాలువలు నిర్మాణం చేపట్టాలని, వీధిలైట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, గతంలో నిర్మించినటువంటి కచ్చాకాలువను వాగు వరకు శాశ్వతనిర్మాణం చేపట్టాలని, కాటమయ్య బస్తీ నుండి జాతీయ రహదారి వరకు వీధిలైట్స్ ,స్తంభాలు ఏర్పాటు చేసి రోడ్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నిరు పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలనీవాసులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి అశోక్, నరేందర్, అంజిరెడ్డి, రఘురాముడు, అంజయ్య,మొరిగాడి స్వరూప, భాగ్య శ్రీ,పెద్దమ్మ వజ్రమ్మ, దేవి, అనిత,భాగ్య, కల్యాణి, పద్మజయ,నరసమ్మ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలో ప్రాచీన వైష్ణవ క్షేత్రమైన తొగర్రాయి రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి దేవాలయంలో గత 19 రోజులుగా ధనుర్మాసం ఉత్సవాలు కనలు పండువగా జరుగుతున్నాయి. శుక్రవారం తొగర్రాయి గ్రామంలో సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో దేవాలయ చైర్మెన్ అమరనాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వ తారీఖున సింహాసన పాశురం, 8న మంగళ హారతుల పండుగ, 9న స్వామివారి మూలమూర్తులకు ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం, 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, గరుడ వాహన సేవ, 11న కూడారై మహోత్సవం 108 పాయస గిన్నెల నివేదన, 12న గోదా అమ్మవారికి నవకలశ స్నపనం అభిషేకం. 13న భోగి పండుగ రోజు ఉదయం 10 గంటలకు శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలియజేశారు. దేవాలయ అర్చకులు ముడుంబై విష్ణువర్ధన ఆచార్య వారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

వృద్ధాశ్రమంలో సోలార్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ -నకిరేకల్

ధాతల సహకారంతో రూ.2 లక్షల వ్యయంతో నకిరేకల్ మండలం తాటికల్ గ్రామ పరిధిలోని వృద్ధాశ్రమంలో సోలార్ ప్లాంట్ ప్రారంభించినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ధాతలు వీరవెల్లి శ్రీహరి, కోడే సతీష్ కుమార్, తీగల మోహన్ రావు, ఏ. రాఘవరెడ్డి, డా.బాలయ్య, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, మదన్మోహన్, సోమిరెడ్డి, కృష్ణారెడ్డి లను ఈ సందర్భంగా సన్మానించారు. అదేవిధంగా నకిరేకల్ పరిసర ప్రాంతంలోని వివిధ పాఠశాలలకు , స్థానిక జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాబురావు ఘట్టమనేని, యారాల ప్రభాకర్ రెడ్డి , డా .వై.మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, రేపాల మదన్మోహన్, కందాల పాపిరెడ్డి, ఎన్ .రామ్మోహన్ రావు, వై .యాదగిరి రెడ్డి, కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, వి. ప్రకాష్ రావు, ఎన్ .సూర్యచంద్రరావు, ఎన్ .రమాదేవి, పద్మజ, రఘునమ్మ, యాదిగిరి రెడ్డి శివకోటి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-త్రిపురారం

మండలకేంద్రంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను శుక్రవారం ఎంపీడీవో విజయ కుమారి, తహసీల్దార్ ప్రమీల ,మండల విద్యాధికారి రవినాయక్ , చెన్నాయిపాలెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి,జడ్పీ ఉన్నత పాఠశాల నీలాయిగూడెం ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రావు, మరియు జడ్పీ ఉన్నత పాఠశాల త్రిపురారం కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టి యూ అధ్యక్షుడు పులిపాటి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కొప్పోజు శ్రీనివాస చారి, జిల్లా నాయకులు విష్ణుకుమార్, వెంకట్, సంద్రాల వెంకయ్య, రామ నరసయ్య, మధు, పండరి పుష్పలత , తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ వంగవీటి రామారావు

నవతెలంగాణ-సూర్యాపేట



మహిళల అభ్యున్నతికి పాటు పడిన గొప్ప సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళల విద్యకోసం ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా గ్రంథాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిధిగా విచ్చేసి సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకోవడానికి అనుకూలమైన పరిస్థితులు లేని సమయంలో సావిత్రి భాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలెతో కలిసి మహిళల విద్య కోసం పాఠశాలను స్థాపించారని అన్నారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికి మొక్కవోని ధైర్యంతో, పట్టుదలతో మహిళల అభ్యున్నతికి సావిత్రి భాయి పూలే కృషి చేశారని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయంలో మహిళలు చదువుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ రెడ్డి, లైబ్రేరియన్ స్రజన, గ్రంథాలయ సిబ్బంది శ్రీను, లక్ష్మమ్మ, శివాని, పాఠకులు పాల్గొన్నారు.

నూతనకల్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతీయ సంఘసంస్కర్తగా, ఉపాధ్యాయురాలిగా ,రచయిత్రి గా ఆమె సమాజానికి ఎనలేని సేవ చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి ఆ మహిళా విద్యాభివృద్ధి కోసం విశేషమైన కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, మండల యువజన సంఘం అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మండల నాయకులు చురకంటి చంద్రారెడ్డి, దరిపెల్లి వీరన్న, పగిల్ల అశోక రెడ్డి, సాబాది వాసుదేవ రెడ్డి, ఇరుగు కిరణ్, బంటు బద్రి, సైరెడ్డి సుధీర్ రెడ్డి, బాణాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

నేరేడుచర్ల: సావిత్రిబాయి పూలే జయంతిని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, చిల్లెపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో, నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే .అనుకరణ, సామాజిక నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, ధూళిపాల ధనుంజయ నాయుడు మాటాకలడానేజ కే నాగలక్ష్మి అనే విద్యార్థిని సావిత్రిబాయి పూలే వేషధారణ వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల కళాశాల విద్యార్థులు మరియు నాయకులు చిలక రాజు శ్రీను, ఎస్ కే ఆఫీస్, వెంకట్ మరియు సుజాత,స్వాతి,ఇందిర,మేరీ విజయకుమారి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, రణపంగు శ్రవణ్, ఇంజమూరి రాజేష్, నాగార్జున చిత్రం విశ్వనాదం అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మహిళా ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మానం చేసినట్టు ఎంఈఓ ఎం గురవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ సావిత్రిబాయి పూలే మొట్టమొదట ఉపాధ్యాయురాలిగా ఎన్నిక కావడం మహిళలకు ఎంతో పేరు ప్రతిష్టలు వచ్చాయన్నారు. ఆ బాటలోనే ప్రస్తుత పరిస్థితులలో మహిళలు టీచర్లుగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మునగాల: మండల పరధిలోని నర్సింహుల గూడెంలో శుక్రవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సంఘం జిల్లా నాయకురాలు జూలకంటి విజయలక్ష్మి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆమె చూపిన బాటలో మహిళలు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విమలమ్మ.ఎలు గూరి లక్ష్మీ, వెంకటమ్మ, లక్ష్మీ, నాగమ్మ పద్మ, సరోజన పాల్గొన్నారు.

కోదాడటౌన్: సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయునిగా నిలిచిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి మార్గదర్శకురాలన్నారు. ఆమె త్యాగాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం జయంతి రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, నియోజకవర్గ నాయకులు గుండె పంగు రమేష్, జిల్లా కార్యదర్శి కంపాటి శ్రీను, బాజన్, గంధం రంగయ్య, గంధం పాండు, పాస్టర్ యేసయ్య, నెమ్మది దేవమని, పాలడుగు సంజీవ్, కుడుముల రాంబాబు, కుడుముల శ్రీను, భాజాన్, రామదాసు, పిడమర్తి బాబురావు, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల వ్యాప్తంగా విద్యాసంస్థలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, సంజీవ్ కుమార్ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ :పట్నంలోని బీసీ సంఘం అధ్యక్షులు పుప్పాల రవికుమార్ మరియు మైనారిటీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి మల్లికార్జున్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రెహానా బేగం మాట్లాడుతూ మహిళా విద్య కోసం సావిత్రిబాయి చేసిన కృషి మరువలేనిది అన్నారు. దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళా అభ్యుదయానికి కృషి చేసిందని కొనియాడారు విద్యార్థులు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కందుకూరి రాము ఎస్.కె హనీఫ్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని , రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరపడం హర్షనియమని పిల్లలమర్రి పాఠశాల ప్రధానోపధ్యాయులు రాములు అన్నారు. శుక్రవారం పిల్లమరిలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదయ్య, నారాయణ, సైదులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పెద్దగూడెం విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా కేంద్రం లో జాన్ బాస్కో ఉన్నత పాఠశాల లో శుక్రవారం ప్రారంభమైన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పెద్దవూర మండలం పెద్దగూడెం జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు తయారు చేసిన ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్ ఎగ్జిభ్యుషన్ లో పలువురిని ఆకర్శించింది. పొలాలలో మొక్కలకు అవసర మైనప్పుడు నీళ్లు పెడుతుంటారు. కానీ సరిపడ నీళ్లు మొక్కలకు అందిన తరువాత మోటార్ దానంతట అదే మోటార్ ఆన్ అవుతుంది. మరల నేల పొడిబారిన తరువాత మోటార్ ఆన్ అవుతుంది. బావితరాలకు వీటితో నీటి కొరత లేకుండా అవసర మైన మేరకే నీటిని ఉపయోగించి నీరు వ్యర్థం కాకుండా వుండే టేక్నాలజీ చక్కగా ఊయోగ పడుతుందని విద్యార్థిని భిందుశ్రీ చక్కగా వివరించారు.విద్యార్థినిని పెద్దవూర ఎంఈఓ తరి రాము అభినందించారు.కార్యక్రమం లో ఎంఈఓలు తరి రాము, శ్రీనివాస్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చిన నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది రామ్ శెట్టి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కిష్టాపురం గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కిస్టాపురం గ్రామానికి చెందిన వృద్ధు బిల్లా కృష్ణమూర్తి (70) గ్రామ సమీపంలోని పాల కేంద్రం వద్దకు వెళ్లి పాలు పోసి తిరిగి నడుచుకుంటు వస్తున్నాడు. అద్దంకి -నార్కట్పల్లి రహదారిపై అద్దంకి వైపు నుండి వచ్చే రోడ్డు ఎడమ వైపుకు నడుచుకుంటూ గ్రామానికి వెళ్తుండగా అదే సమయంలో దామరచర్ల వైపు నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనం నడుపుతున్న నోముల నగేష్ ఢీకొట్టడంతో కృష్ణమూర్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. గుర్తించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుళ్లు కాగా వారికి వివాహం అయ్యాయి.మృతుని భార్య బిల్లా మహాలక్ష్మి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.